# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 02-03-2024 | సంపుటి: 16 సంచిక: 346 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సిఎం రేవంత్‌తో రితేశ్ చౌహాన్ భేటీ



హైదరాబాద్,మార్చి1: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహన్ కలిశారు. వ్యవసాయ శాఖ పథకాలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు.

## దొంగే.. దొంగా అన్నట్లుగా ఉంది

**కాళేశ్వరంపై బిఆర్ఎస్ వాదనలు తప్పు**
**పిల్లర్లు కుంగితే ఏమీ జరగలేదని అంటారా?**
**మండిపడ్డ టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్**



హైదరాబాద్,మార్చి1:దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ వైఖరి ఉందని టీజేఎస్ చీఫ్ కోదండరాం వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడు పిల్లర్లు కుంగిపోనా... మేడిగడ్డ

మిగతా 2లో..








# కౌలురైతులకు చేయూత

## రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు
## విద్యావిధానంపై కమిషన్ నిర్ణయం
### అఖిలపక్షంలో చర్చించి కౌలురైతులకు చేయూత
### పౌరసమాజం నేతలతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి1: రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని... త్వరలోనే వీటిని ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... మన విద్యావిధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధర్నా చౌక్‌ను తెరిచామని అన్నారు. ప్రజా భవన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించామన్నారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే ఇంటిగ్రేటెడ్

మిగతా 12లో..

## చెప్పిందే చేస్తాం..

చేయగలిగేదే చెప్తాం
ఇచ్చిన హామీలను అమలు చేసిచూపుతాం
డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క



ఖమ్మం,మార్చి1: కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో

మిగతా 2లో..

# కార్డే కీలకం!!

## రేషన్ కార్డు ఉంటేనే సంక్షేమ ఫలాలు

-అర్హులను గుర్తించేందుకు రాష్ట్ర సర్కార్ లింకు
-పదేళ్ల నుంచి దరఖాస్తులకే పరిమితమైన ప్రక్రియ
-ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 9లక్షల మందికి పైగా ఎదురుచూపులు

### కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు




నిడమనూరు,మార్చి1(ప్రజాజ్యోతి):
-ఆర్టీసీ ప్రయాణానికి మినహా..
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. రూ.10లక్షలకు ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. వీటిలో ఆర్టీసీ ప్రయాణం తప్ప మిగిలిన అన్ని పథకాలకు రేషన్ కార్డులు తప్పని సరి చేసింది. మిగిలిన మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.2500 నగదు జమా, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఆర్థిక సాయం, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి వంటి నగదు వ్యవహారంతో కూడిన పథకాలకూ రేషన్ కార్డు తప్పనిసరి చేయనుండడంతో ఆ

మిగతా 12లో..

**పేదలకు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. ఓ వైపు ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోన్న రాష్ట్ర సర్కార్ వాటిలో కీలక పథకాల లబ్ధికి రేషన్ కార్డులను తప్పనిసరి చేయడంతో అర్హులైన లక్షలాది మంది నిరుపేదలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయంతో 2014లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గడిచిన పదేండ్లలో ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులకు నోచుకోని ప్రజలు.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల లబ్ధికి నోచుకోలేని పరిస్థితి నెలకొన్నది.**

**ఈసారి భానుడి భగభగలు**
ఎండప్రచండం తప్పదంటున్న ఐఎండి
స్టేట్ రౌండప్ లో

## బెంగళూరులో భారీ పేలుడు

**భారీ పేలుడుతో జనం ఉలిక్కిపాటు**
**రామేశ్వరం కేఫ్‌లో పేలిన బాంబు**
**ముగ్గురు కేఫ్ సిబ్బందికి గాయాలు**
**బ్యాగులో ఉంచి పదార్థాలతో పేలుడు**
**రంగంలోకి దిగిన ఎన్ఐఎ**

బెంగళూరు,మార్చి1: బెంగళూరులో భారీ పేలుడు సంభవించింది. ఒక్కసారి జరిగిన ఘటనతో నగరం ఉలిక్కిపడింది. రాజాజీనగర్ ప్రాంతంలోని రామేశ్వరం కేఫ్‌లో మధ్యాహ్న భోజనం సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుడులో ముగ్గురు కేఫ్ సిబ్బందితో పాటు ఒక కస్టమర్ కు గాయాలయినట్లు సమచారం. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. సిలిండర్ పేలడం వల్లే మంటలు చెలరేగినట్లు అధికారులు

మిగతా 12లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ

న్యూఢిల్లీ,మార్చి1: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ సీబీఐ కేసులో అప్రూవర్ గా మారారు. ఈడీ కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ అప్రూవర్ గా మారగా తాజాగా సీబీఐ కేసులోనూ అప్రూవర్ గా మారడానికి రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది.

మిగతా 12లో..

# మేడిగడ్డలో చిన్న సమస్య ఏర్పడింది

## భూతద్దంలో చూపి రాజకీయం చేస్తున్నారు
## రాజకీయంగా మాపై కక్ష తీర్చుకోండి

రైతులను మాత్రం కాపాడండి
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
మేడిగడ్డ వద్ద బిఆర్ఎస్ వీరంగం
అనుమతి లేకున్నా దూసుకుపోయిన కార్యకర్తలు

### పోలీసులను అడ్డుకునే యత్నం
### పరకాలలో పోలీసులు వేధించారు
### జిల్లా ఎస్పీతో మాట్లాడిన కేటీఆర్



మహదేవ్‌పూర్,మార్చి1: మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను శుక్రవారం భారాస నేతల బృందం పరిశీలించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు, రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ అధికార పార్టీ దుష్ప్రచారం చేయడం సరికాదు. పగ, కోపం ఉంటే రాజకీయంగా మాపీ తీర్చుకోండి. రైతులు, రాష్ట్రంపై వద్దని కెటిఆర్ అన్నారు. 1.6కి.మీ బ్యారేజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నట్లుగా అధికార పార్టీ నేతలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. వాటిపై మేం రాజకీయాలు చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకొని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాంమని కెటిఆర్ తెలిపారు. రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్

మిగతా 2లో..

# మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

మంత్రి ఉత్తమ్ కుమార్ ఆగ్రహం
దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్
నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కేటీఆర్
మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు



హైదరాబాద్,మార్చి1: మేడిగడ్డ విషయంలో భారాస తీరు హాస్యాస్పదమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై సత్వర విచారణ జరగాలి. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీ తప్పులు

మిగతా 2లో..

## 'మేడిగడ్డ'... బాగా మేశినవ్ బిడ్డా..!!

ట్విట్టర్‌లో కాంగ్రెస్ పోస్ట్

హైదరాబాద్,మార్చి1: ప్రాజెక్టుల విషయంలో అధికార కాంగ్రెస్?, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ట్విట్టర్ వేదికగా కల్వకుంట్ల కన్స్‌ట్రక్షన్స్ సమర్పించు 'మేడిగడ్డ' అనే టైటిల్ పెట్టి కేటీఆర్, కేసీఆర్ ఉన్న ఓ పోస్టర్ ను రిలీజ్ చేసింది. దీనికి'బాగా మేశినవ్ బిడ్డా..!!' అనే ట్యాగ్‌లైన్ ఇచ్చింది. 'మేత మేసిన మేడిపండ్లన్నీ మేడిగడ్డకు బయల్దేరినయ్..!! కాగ్‌కు ఏం తెలుసు కాకరకాయ. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులకేం తెలుసు అరటికాయ..

మిగతా 2లో..

# సంపాదకీయం

## తప్పుచేసిన వారే అరచిగీపెడతారు !

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బిఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు.ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తదాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచు కొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రామల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ డానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా ఎదురుదాడి పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళు్ల, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.

తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్లగొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది.పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు..లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

## 'మేడిగడ్డ'... బాగా మేశినవ్ బిడ్డా..!!

మొదటిపేజీ తరువాయి..

అన్ని బీఆర్ఎస్ బిల్డప్ బాబాయ్ లకే తెలుసు. అసలే వాళ్ళ నేత 80,000 పైగా పుస్తకాలు చదివిండాయె. ఇప్పుడు ఆ బ్రహ్మ జ్ఞానంతో ఇక్కడ బ్రహ్మాండం చెయ్యబోతున్నారు. ఆ బ్రహ్మాండమెందయ్య అంటే.. ఎక్కడో ఒక చోట కూల్ గా సెల్ఫీ తీసుకొని కూలలేదు, కుంగలేదు అంటే అయిపాయె. సిగ్గుండాలే బీఆర్ఎస్.. అదే ఉంటే అందరితో వచ్చేది. అది లేకనే ఇలా దొంగల్లా వచ్చింది.' అంటూ ట్విట్టర్‌లో టీపీసీసీ పోస్ట్ చేసింది.

## టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు

అమరావతి,మార్చి1 :టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ వైసీపీ.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. వైసిపి అధికార దుర్వినియోగంపై లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్‌ఆర్డీఆర్ఐ దుర్వినియోగాన్ని లేఖలో తెలిపారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఏపీఎస్‌ఆర్డీఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను టా÷-గ్గ÷ట్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను కేసులో ఇరికించి అరెస్టు చేశారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అయినా ఏపీఎస్‌ఆర్డీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోంది. కేవలం టీడీపీ నేతలను వేధించడమే ఏపీఎస్‌ఆర్డీఆర్ఐ పనా?.. ఏపీఎస్‌ఆర్డీఆర్ఐ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదు చేసిందని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలపై కేసులు పెట్టి వేధిస్తోంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఏపీఎస్డీఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే కుట్ర చేస్తోంది. వారి వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో టీడీపీ నేతలను టా÷-గ్గ÷ట్ చేసి వేధిస్తున్నారు.

# మేడిగడ్డలో చిన్న సమస్య ఏర్పడింది

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలి. కానీ రైతుల పొలాలను ఎండబెట్టకూడదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమే. ఇది కాకుండా సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు, పంప్ హౌస్‌లు, అండర్ గ్రౌండ్ టన్నెళు్ల, రిజర్వాయర్లు, ఓపెన్ కెనాళ్లతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సిస్టమ్ అభివృద్ధి చేసి ఉన్నదని తెలిపారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్బుద్ధితో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తాం.. ఇంటికో వంద మందిని జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీనిని రిపేర్ చేయించుకుంటాం. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దు.. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోవడంతో రైతులు అవస్థపడుతున్నారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

నీటి లభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్‌ను నిర్మించామని తెలిపారు. తుమ్మిడిహట్టిని వదిలిపెట్టింది అందుకే. ప్రాజెక్టు అంతిమలక్ష్యం రైతులకు సాగునీరు అందించడమే. 2007లో తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. నాడు కేంద్రంలో, రాష్ట్రంలో, పక్కన ఉన్న మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. కానీ నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను మహారాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తిరస్కరించిందని గుర్తు చేశారు. 2007 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అనుమతి తీసుకోలేదు. అప్పుడు మంత్రిగా ఉన్న ఉత్తమ్ ఇప్పుడు కేసీఆర్ తుమ్మిడిహట్టి వద్ద కట్టాల్సి ఉండె అని మాట్లాడడం అత్యంత చెత్తగా, జుగుప్సాకరంగా ఉందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అటు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, ఇటు కేంద్రాన్ని ఒప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలతో పాటు రైతులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాంగ్రెస్ మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం దశాబ్దాల పాటు సాగదీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని జీర్ణించుకోలేక లేని అభాండాలని వేసి రాజకీయ లబ్ది కొరకు సత్య దూరం మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అనవసర పంతాలకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రయత్నం చేస్తుంది అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చారు. 24 గంటల ఉచిత కరెంట్ అందించారు. పంట పెట్టుబడి కూడా సాయం చేశారు. పండిన పంటను కొనుగోలు చేసి రైతుల ముఖాల్లో కేసీఆర్ సంతోషం చూశారని నిరంజన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ రైతులకు కరెంట్ కటకట, నీటికి కటకట, రైతుబంధుకు కటకట ఏర్పడింది. మూడెకరాల వరకు రైతుబంధు ఇచ్చేందుకు మూడు నెలల సమయం తీసుకున్నారు. కాంగ్రెస్ వచ్చాక ఏర్పడిన దుర్భర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు గమనించాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు. మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీను సందర్శించ డానికి బీఆర్ఎస్పార్టీ శుక్రవారం నాడు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు దగ్గరకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. అయితే ప్రాజెక్టు లోపలికి వెళ్లేందుకు పార్టీ శ్రేణులను పోలీసులు అనుమతించలేదు. దాంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. బ్యారేజీ మెయిన్ గేటు మూసి కార్యకర్తలను బ్రిడ్జి మీదకు పోలీసులు వెళ్లనివ్వలేదు. లోపలికి వెళ్లనివ్వాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కార్యకర్తలను సముదాయించడానికి ప్రయత్నం చేసిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు గేటును తోసుకొని మేడిగడ్డ బ్యారేజీపైకి గులాబీ పార్టీ కార్యకర్తలు. వెళ్లారు. తోపులాటలో ఓఎస్డీకి గాయాలు అయ్యాయి. తొక్కిసలాటలో కిందపడ్డ కార్యకర్తలు మహిళా కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ బ్యారేజీ పైకి బీఆర్ఎస్ కార్యకర్తలు పరిగెత్తారు. దాంతో ప్రాజెక్టు దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి సహా మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, కడియం శ్రీహరి సహా ఇతర ముఖ్య నేతలంతా ప్రాజెక్టును పరిశీలించారు. బ్యారేజీలోని కుంగిన ప్రాంతాన్ని విజిట్ చేశారు. అయితే, ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు భారీగా ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. దీంతో పోలీసులు గేట్లు మూసేసి వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. బ్యారేజ్ మెయిన్ గేట్ ను తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు యత్నించగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. చివరకు వారు గేట్లు తోసుకుంటూ లోపలికి చొచ్చుకొచ్చారు. మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్ట్ మొత్తం రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ దుష్ప్రచారం చేయడం సరి కాదని హితవు పలికారు. ప్రభుత్వానికి తమపై పగ, కోపం ఉంటే తీర్చుకోవాలని.. అంతే తప్ప రాష్ట్రం, రైతులపై చూపించొద్దంటూ వ్యాఖ్యానించారు. 1.6 కి.మీ బ్యారేజ్ లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండూ కొట్టుకుపోయాయని.. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజీలు వచ్చాయని గుర్తు చేశారు. వాటిపై తాము రాజకీయాలు చేయలేదని.. నిపుణుల సలహాలు తీసుకుని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అటు, మేడిగడ్డలో కుంగింది 2 పిల్లర్లు మాత్రమేనని.. వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లివ్వాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని పేర్కొన్నారు.కాగా, ఫిబ్రవరి 13న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సహా, మాజీ సీఎం కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. అయితే, ప్రభుత్వం దీనిపై తప్పుడు ప్రచారం చేస్తోందని.. ప్రజలకు నిజానిజాలు తెలియజేస్తామని బీఆర్ఎస్ నేతల బృందం చలో మేడిగడ్డకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టును శుక్రవారం సందర్శించారు. పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపిస్తూ.. పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను చలో మేడిగడ్డకు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ అంబర్షాతో ఫోన్‌లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు.

## దొంగే.. దొంగా అన్నట్లుగా ఉంది

మొదటిపేజీ తరువాయి..

పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ద తప్పన్నారు. ప్రణాళిక, నాణ్యత, నిర్వహణ, డిజైన్ లోపం వల్లే పిల్లర్లు కుంగిపోయాయన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయిందని బీఆర్ఎస్ వితండవాదం చేస్తోందన్నారు. సాగు నీరు, ఇంజనీరు వ్యవస్థ సంక్షోభానికి గురైందన్నారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసం కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని



మండిపడ్డారు. మార్చిన డిజైన్‌లకు సీడబ్ల్యూసీ అనుమతి తీసుకోలేదన్నారు.

పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినా పట్టించు కోలేదన్నారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదని... భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. రాష్టాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్లడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం (ఐజ్జీ÷బఠలిజీసజీప ఖసనీతీఇఖ) తప్పిదాలపై బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో మార్చి 10న చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ చర్చకు తెర లేపిందని... చర్చకు టీజేఎస్ ముగింపు ఇస్తుందన్నారు. ఊరు ఊరు తిరిగి బీఆర్ఎస్ బండారం బట్టబయలు చేస్తామన్నారు. కాళేశ్వరం కామధేను ఎట్లా అయితుందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కామధేను కాదు తెలంగాణ పాలిట గుదిబండ అంటూ కోదండరాం విరుచుకుపడ్డారు.

## చెప్పిందే చేస్తాం..



మొదటిపేజీ తరువాయి..

అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఫికేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్ల ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## మేడిగడ్డపై ఇంతకాలం నిజాలు దాచారు

మొదటిపేజీ తరువాయి..

చేసింది. కమిషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది. కొన్ని రిపోర్టులను ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్డీఎస్ఏ పేర్కొంది. విజిలెన్స్ నివేదికపై న్యాయసలహా తీసుకుని కేసులు నమోదు చేస్తాం' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్‌లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే' అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి..మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ



నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్ లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

**CHANGE OF NAME**

I, **JITENDRA SINGH (old name)** age 34 years at indervelly hereby changing my name and henceforth in future I would be known as **RAJU PARIHAR S/O BHAJU PARIHAR (new name)** H.No. 2-5-611, Street: Tirpelly, Adilabad town, Adilabad District, Telangana State.

**DECLARANT.**
**RAJU PARIHAR**
**S/O BHAJU PARIHAR**
**Place: Adilabad**
**Date : 01-03-2024**

**CHANGE OF SURNAME**

I, **Garshakurthi Malleshwari** legally wedded spouse of Army No. 15489826A LD Muthyala Ravi presently residing address H.No. 6-124 Ramnagar Adilabad- 504001 declare that in my husband army records my surname wrongly entered as **Muthyala Malleshwari** but my correct surname is Garshakurthi Malleshwari vide affidavit dated 26th day of February, 2024 before notary public Adilabad (Telangana).

**Sd/- Garshakurthi Malleshwari**
**Dated : 01-03-2024**
**Place : Adilabad**

# రోజుకు 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా జరపాలి

### మూడేళ్ల తర్వాత ఏరియాల జీఎం లతో ప్రత్యక్ష సమావేశం




మందమర్రి , మార్చి 01(ప్రజాజ్యోతి) : ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 2.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని, తద్వారా ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్. బలరాం కోరారు. శుక్రవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. కరోనా కారణంగా గత మూడేళ్లుగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను, ఈసారి కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో ఏరియా జీఎంలను హైదరాబాద్‌కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్ తో సునిశిత సమీక్షను నిర్వహించారు. ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని , రవాణాను సాధించడానికి ప్రతి ఏరియా జిఎం తన కింది అధికారుల తొను, ఓవర్ బర్డెన్ యజమానులతో సమీక్షిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంవత్సరంలో ఇది చివరి నెల అయినందువల్ల ప్రతిరోజు ప్రతి షిఫ్ట్ ఎంతో విలువైందని అన్నారు. తాను, సంస్థ డైరెక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉంటామని , బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు, అవాంతరాలు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కోరారు. మొత్తం 12 ఏరియాల్లో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు ,బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలు అధిగమించి ముందుకు పోవ డంపై ఆయన అభినందనలు తెలియజేస్తూ ఇతర ఏరియాలు కూడా తమ వంతు కృషి చేసి వార్షిక లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసిన ట్లయితే సింగరేణి సంస్థ చాలా మెరుగైనవృద్ధిని కనపరిచిం దన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ%ఎ% ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్% ఎ%పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్% ఎ%ప్రాజెక్ట్స్) జి .వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) జే .ఆల్విన్, జీఎం (కోఆర్డినేషన్) ఎం సురేష్, జీఎం (సిపిపి) జె. సురేష్, జీఎం (ఎన్విరాన్మెంట్ ) జేవియల్ గణపతి, జీఎం (మార్కెటింగ్) దేవేందర్, జీఎం (పిపి) సాయిబాబా, జీఎం (ఓసి మైన్స్) డివిఎస్ సూర్యనారాయణ రాజు, జీఎం (సిహెచ్ పి స్) సిహెచ్ నవీన్ కుమార్ ఇంకా కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి




మందమర్రి , మార్చి 01(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియాలో నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా ఎస్ఓ టు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. మందమర్రి ఏరియాలో నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో మొదటి విడతగా రెండు కోర్సులు 21 మందితో డ్రోన్ టెక్నీషియన్ ట్రైనింగ్, 30 మందితో సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ ప్రారంభించారు. ఈ కోర్సులలో శిక్షణ పొంది విజయవంతంగా ముగించుకున్న యువతకు శుక్రవారం ఎస్ఓ టు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి ధ్రువీ కరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్లలో నిర్వహి స్తున్న శిక్షణను యువత సద్విని యోగం చేసుకొని ముందు ముందు వారు స్వయం ఉపాధి సాధిస్తూ సొంతంగా వారి కాళ్ళ మీద వారు నిలబడాలని తెలియ జేశారు. అలాగే ఈ రెండు వారాల లో డ్రోన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులను ముగించు కున్న అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఏఎస్ఓ రవీందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఇన్చార్జి మరియు జి వి టి సి మేనేజర్ శంకర్, జీవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ జయంత్, పాల్ మరియు తేజ, డ్రోన్ టెక్నీషియన్ ఫ్యాకల్టీ సందీప్, జివిటిసి సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు



మందమర్రి , మార్చి 01(ప్రజాజ్యోతి) : వైజ్ఞానిక ప్రదర్శనలతో వి ద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందు తుందని డిఇఓ ఎస్. యాదయ్య, ఎంఇఓ జె. పోచయ్యలు తెలిపారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్గా పొన్నారం పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, రాంపాల్ రెడ్డి లు వ్యవహరించారు. అనంతరం హయ్యర్, ప్రైమరీ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే భువనేశ్వరి ఎన్జీవో, కరస్పాండెంట్ కె దేవరాజ్ మాధవన్ ఎన్జీవో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



మందమర్రి , మార్చి 01(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలోని జెడ్పీ బాలురు ఉన్నత పాఠశాలలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షు లు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధిం చా లని ఇంకా ఎన్నో విజయాలు అధిరో హించాలని సూచించారు. నిరుపేదల విద్యాభి వృద్ధికి దాతల సహకారం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఒరం కవి రాజు, ఎండీ జావిద్ పాషా, మామిడి అజయ్ చరణ్ పాల్గొన్నారు.

## నిమిషం నిబంధన ఎత్తివేయాలి

### విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్
### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశా ఖ అధికారి రవీందర్ రెడ్డి కి విన తి పత్రం



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజాజ్యోతి)

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్స రం చదువుతున్న టేకం శివకు మార్ అనే విద్యార్థి పరీక్ష కేంద్ర మైన తెలంగాణ సాంఘిక సంక్షే మ గురుకుల బాలికల కళాశాలలో తన మొదటి పరీక్షను రా యాల్సి ఉండగా నిమిషం ఆలస్యం అయిన కారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కళాశాల సిబ్బంది లోనికి రాని వ్వని కారణంగా విద్యార్థి తీవ్ర మనస్థాపానికి గురై సూసైడ్ నోట్ రాసి సాత్నాల ప్రాజెక్టులో పడి చనిపోయారని,వెంటనే ఈ సంఘటనపై ప్రభుత్వం స్పందిం చి నిమిషం ఆలస్యమైనా పరీక్ష కు అనుమతించ వద్దనే నిబంధ న ను వెంటనే ఎత్తివేయాలని, విద్యార్థి కుటుంబానికి తగు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థి సంఘాల జె ఏ సీ కన్వీనర్ బి రాహుల్, ఏ ఐ ఎ ఫ్ డిఎస్ జిల్లా కార్యదర్శి కుం టాల నవీన్ కుమార్, టిఎజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్, ఏఎస్ యు జిల్లా కార్య దర్శి మర్సుకోల అశోక్, టి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు సత్య నారాయణ, పిడిఎస్ యు జి ల్లా అధ్యక్షుడు సిడాం సాయి కుమార్, ఎస్ విఎ జిల్లా అధ్య క్షులు గొప్లే సుజయ్ ఇష్తేకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా రు.

## అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా పని చేద్దాం



నేరడిగొండ మార్చ్ 1( ప్రజాజ్యోతి ) : మండలంలోని తేజాపూర్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధికి 20 లక్షల రూపా యలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ భూమి పూజ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రా మాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల కల్పన కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశమని కనీస అవసరాలైనా తాగునీరు, రోడ్లు నిర్మాణలు చేపడుతామని అన్నారు,గ్రా మాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా మనం అందరం కలిసి కట్టు గా పని చేసి బోథ్ నియోజక వర్గన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు,ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వసంత్ బోథ్ బ్లాక్ ప్రెసిడెంట్ అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, సీనియర్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి , ముత్యాల పోతన్న, నాని రెడ్డి , గ్రామ వీడీసీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, అశోక్, గ్రామ పెద్ద లు జీవన్ రెడ్డి, లింగారెడ్డి గంగాధర్ రెడ్డి, రంజి త్ రెడ్డి, గణేష్, పండరి, రాజు, పోతన్న, నారా యణ, గంగాధర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ నీ కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు




నిర్మల్ మార్చి 01(ప్రజాజ్యోతి) : పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్ ని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే వెంకట స్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, జిల్లా ఉపాధ్య క్షుడు దామ భుమేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, ముజ్జి రాజన్న, ఆప్ పార్టీ నాయకులు సయ్యద్ హైదర్, డి పోషెట్టి, పాల్గొన్నారు

## నూతన అధ్యక్షుడికి సన్మానం



నేరడిగొండ మార్చ్ 1( ప్రజాజ్యోతి ): పంచాయతీ సెక్రటరీల నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనఅరుణ్ రెడ్డిని, మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు పడుతున్న ఇబ్బం దులను, వారి యొక్క సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ తన యొక్క విధులను అదే స్థాయిలో నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని సూచిస్తూ అభి నందించారు, ఆయనతోపాటు ఎంపీడీవో సాయన్న, ఎంపీఓ లక్ష్మణ్ లు శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండలంలోని 32 గ్రామ పంచాయతీల సెక్రటరీలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు నడిచే వారికి మంచి విజయాలు

### ఎమ్మెల్యే పాయల్ శంకర్ పోటీ పరీక్షల విజేతలకు బహుమతుల ప్రధానం





ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1(ప్రజాజ్యోతి)

స్వామి వివేకానంద ను స్ఫూర్తి గా తీసుకుని యువత ముందు కు వెళ్లాలని, అన్ని విజయాలే ఉంటాయని, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. స్వామి వివేకానంద జ యంతిని పురస్కరించుకొని రామకృష్ణ సేవా సమితి ఆది లాబాద్ వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల మహాలక్ష్మి వాడలో బహుమ తులను ఎ మ్మెల్యే పాయల్ శంకర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మానికి ము ఖ్యఅతిథిగా పాయల్ శంకర్, పారిశ్రామికవేత్త బజరంగ్ లాల్ అగర్వాల్, పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా పాయల్ శంకర్ మాట్లా డుతూ స్వామి వివేకా నంద స్ఫూర్తితో జీవనాన్ని కొన సాగించే వారికి ఎల్లప్పుడు విజయాలే వరిస్తాయి అని, తనకు స్వామి వివేకా నంద స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మూడు సార్లు ఓడిపోయినా కా నీ ధైర్యాన్ని కోల్పోకుండా మాన సిక ధైర్యంతో నాలుగో సారి పో టీ చేసి విజ యాన్ని సాధించాన ని అన్నారు. ఈ పోటీ పరీక్ష ల్లో గెలిచిన వారికి, గెలవని వారికి అందరికీ స్వామి వివేకానంద స్ఫూర్తిగా కావాలని అన్నారు.

ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న వారు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, ఆర్మీ ఆఫీసర్లు కూ డా అయ్యే అవకాశం ఉందని, స్వామి వివేకానంద మనందరికీ స్ఫూర్తి ప్రదాత అని, ఆయన చూపిన మార్గంలో నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో రామ కృష్ణ సేవా సమితి, లెనిన్ తదితరులు స్థానిక బిజె పి నాయకులు ధనరాజ్, కేశవ్, మహేందర్, ముకుంద్, విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ సీఐ అనిల్ ని సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.




నిర్మల్ మార్చ్ 1( ప్రజాజ్యోతి)

నిర్మల్ పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్ ని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా శాలువాతో సత్కరిం చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే వెంకట స్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు దామ భుమేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, ముజ్జి రాజన్న, ఆప్ పార్టీ నాయకులు సయ్యద్ హైదర్, డి పోషెట్టి, పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి



నేరడిగొండ మార్చ్ 1( ప్రజాజ్యోతి) : కుమారి గ్రామములోని వాగు లో, అమర్చిన మోటర్ నీటిలో ఉండడంతో, రెండు గేదెలు మరణించాయని చంద్ర విట్టల్, ఏలేటి వెంకటరమణ రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు, రైతు చంద్ర విట్టల్ తెలిపిన వివరాల ప్రకారం (విద్యుత్ షార్ట్ సర్క్యూట్) తో ఎండ వేడిమికి నీళ్లు త్రాగడానికి వెళ్లిన గేదెలు నీటిలో విలవిలలాడడన్ని గమనించిన పశువుల కాపరి వెంటనే గేదెలను అప్రమత్తం చేసి ఫీజులను తీయడం జరిగిందని, అందులో పూర్తిగా మునిగిపోయిన రెండు గేదెలు మరణించాయని తెలిపారు, రైతులు తమ విలువైన గేదెలు మరణించాయని ప్రభుత్వం నుండి ఆదుకోవాలని పేర్కొన్నారు.

## నిమిషం నిబంధన తొలగించాలి

### విద్యార్థుల జీవితాలతో చెలగా టం కుదరదు
### విద్యార్థి, యువజన సంఘాల జేపీసీ అధ్యక్షులు మెస్రం భాస్క ర్

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 1 (ప్రజాజ్యోతి)



నిమిషం నిబంధన వలన విద్యార్థుల చావులతో ప్రభు త్వం పెద్దలు చెలగాటం ఆడు తున్నారని విద్యార్థి యువజన సంఘాల జే ఏ సి జిల్లా అధ్య క్షులు మెస్రం భాస్కర్, నాయకు ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మనస్తాపం కు గురై హత్మహత్యాలు చేసు కుం టు న్నారని జైనద్ మండలం మాం గుర్ల గ్రామ ఆదివాసి విద్యార్థి టేకం శివకుమార్ మృతి ప్రభు త్వ హత్యగా భావిస్తున్నామని, విద్యార్థి కు టుంబానికి ప్రభుత్వ మే బాధ్యత వహించి వారి కు టూంబానికి ప్రభుత్వ ఉద్యోగం, 10 ఎకరాల భూమిని ఇవ్వా లని, అదేవిదం గా నిమిషం ఆల్యంగా నిబంధన తొలగించా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి యు వజన సంఘాల జేపీసీ అధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమా లు నిర్వహిస్తామని హెచ్చ రిం చారు. సమావేశం లో నాయ కులు సురేష్, కృష్ణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

**:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి01:

నారాయణపేట జిల్లాలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అంశాలతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకో



వాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలను పెంచి పనులు చేయించాలని వారికి పేమెంట్ వెంటనే ఇచ్చేలా చర్యలు తీసుకోవా లన్నారు .తాగునీరు పైపులైన్లు లీకేజీ లేకుండా చూసుకోవాలని సూచించారు రోడ్డు డ్యామేజ్ కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయని జిల్లా కలెక్టర్ తనకి చేశారు. ఉట్ కూర్ ప్రభుత్వ జూనియర్



కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనికి చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి. ఎ.,ఎంపీడీవో, తాసిల్దార్ పంచాయతీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలి

**: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**పరీక్షా కేంద్రాలలో సెల్‌ఫోన్‌లు అనుమతించవద్దు**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి**

**ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి01: ఇంటర్,10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్ ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , డీజీపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సీఎస్ సూచించారు. ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సిఎస్ తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరే టర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని సిఎస్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికా రులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగ వద్దని తెలి పారు.



ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య,గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్. పి. సి. ఈ.ఓ జి. బి. శైలజ జిల్లా విద్యాశాఖ అధికారి ఘని, డీఎస్పీ లింగయ్య, డి. ఈ. ఐ. ఓ. రియాజ్ హుస్సేన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కారు,బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్రగాయాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 01(ప్రజాజ్యోతి) :



నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో 167 జాతీయ రహదారిపై కారు బైక్ ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. బాటసారులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండలం ఎంకి జేడు గ్రామానికి చెందిన వేమారెడ్డి,వీరారెడ్డి గా గుర్తించారు. వీరు సొంత



పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై రాయచూరు నుంచి మఖ్తల్ పట్టణానికి వెళ్తున్న సమయంలో మాగనూరు పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే కారు,బైకు ఢీకొనడంతో బైక్ పై ఉన్న వీరారెడ్డి వేమారెడ్డిలకు తీవ్ర గాయా లతో రోడ్డుపై పడి ఉన్న వారిని స్థానికులు హుటాహుటిన మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైతులు ఇద్దరికీ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం రాయచూర్‌లోని ఆసు పత్రికి తరలించడం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంపై వేమారెడ్డి భార్య పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై అబ్దుల్ ఖాదర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేటి నుంచి క్రిష్ణా బ్రిడ్జిపై యధావిధిగా రాకపోకలు ప్రారంభం

**- క్రిష్ణా బ్రిడ్జ్,జాతీయ రహదారి మరమ్మత్తులు పూర్తి కావడంతో బ్రిడ్జ్ పై యధావిధిగా వాహనాల రాకపోకలు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 01 (ప్రజా జ్యోతి):

క్రిష్ణా బ్రిడ్జ్,జాతీయ రహదారి మరమ్మత్తులు పూర్తి కావడంతో నేటి నుంచి బ్రిడ్జిపై యధావిధిగా వాహనాల రాకపోకలను ప్రారంభించ ను న్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ప్రవహిస్తున్న కృష్ణా నదిపై నిర్మించిన వంతెన పై ఉన్న 167 జాతీయ రహదారి మరమ్మతులు చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం 43 రోజులపాటు బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేసి పనులను శరవేగంగా కొనసాగించారు. నేటితో



క్రిష్ణా బ్రిడ్జ్,జాతీయ రహదారి మరమ్మత్తులు పూర్తి కావడంతో ఉదయం నాలుగు గంటల నుండి బ్రిడ్జిపై యధావిధిగా వాహ నాల రాకపో కలకు ప్రారంభించ నున్నట్లు అటు కర్ణాటక ప్రభుత్వం ఇటు తెలంగాణ పోలీసులు వెల్లడించారు. మఖ్తల్ నియోజకవర్గంలోని కర్ణాటక తెలంగాణ సరిహద్దులో పురాతన కట్టడమైన క్రిష్ణా బ్రిడ్జ్ పై ఉన్న 167 జాతీయ రహదారి పగుళ్లతోపాటు గు ంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నది గుర్తించిన కర్ణాటక ప్రభుత్వం బ్రిడ్జి మరమ్మత్తులు చేసేందుకు జనవరి 17న ఉదయం 5 గంటల నుండి క్రిష్ణా వంతెన పై రాకపోకలు నిలిపివేస్తూ మరమ్మతు పనుంది ప్రారంభించడం జరిగింది. జనవరి 17 నుండి 43 రోజుల పాటు నిర్విరామంగా మరమ్మతు పనులు కొనసాగించి వాహనదారులకు ప్రజలకు తిరిగి మళ్లీ బ్రిడ్జిపై రవాణా సదుపాయం కల్పించేందుకు బ్రిడ్జ్ 167 జాతీయ రహదారి మరమ్మతు పనులు పూర్తిచేసి నేడు యధావిధిగా బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ప్రారంభించనున్నారు. 43 రోజులపాటు బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేసినందుకు వాహనదారులు ప్రజలు కర్ణాటక జిల్లా రాయచూరుకు వెళ్లేందుకుగాను లేదా రాయచూరు నుండి హైదరాబాద్ కు పెళ్లెందుకు గాను కొంత ఇబ్బందులు పడిన ప్పటికీ గతంలో రెండు సార్లు బ్రిడ్జి మరమ్మతులు చేపట్టిన విధంగా చేయకుండా బ్రిడ్జిపై నాణ్యతతో కూడిన సిసి రోడ్డు వేసి బంధబస్తుగా 167 జాతీయ రహదారిని ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు, వాహనదారులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.



# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**- 150 మందికి పైగా కంటి పరీక్షలు- 350 మందికి చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా దక్కింది**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 01(ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సేవా భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో,లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో నేటితో ఎనిమిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం కాబడింది, సర్వేంద్రియానం నయనం ప్రధాన%శీ చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 350 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా దక్కింది, నేటి శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 53 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్ సభ్యులు సెక్రటరీ వాదిరాజ్ ,కోశాధికారి అంజన్ ప్రసాద్ , రీజియన్ చైర్మన్ రమేష్ రావు,లయన్ బి చంద్రకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్,లయన్ సత్యాంజనేయులు, కట్టా వెంకటేష్, లైన్ టీ రాకేష్ పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ గా కాశీపురం రాఘవేంద్ర

అలంపూర్ (ప్రజాజ్యోతి) మార్చి 01:



సంకల్ప బలం, పట్టుదల, నిరంతర సాధన ఉంటే దేన్నైనా సాధించవచ్చని నిరూపించారు జోగులాంబ గద్వాల జిల్లా అలంపుర మండలం కాశీపుర గ్రామానికి చెందిన అర్జునుడు కుమారుడు రాఘవేంద్రగురుకుల జూని యర్ లెక్చరర్ (భౌతిక శాస్త్రం)గా ఎంపికై అందరిచే మెప్పు పొందుచున్నారు. ఒక వైపు వయసు మీద పడుతున్నా.. పోటీ ప్రపంచంలో వేల సంఖ్యలో తనతో పోటీపడుతున్నా ఏమాత్రం కృంగిపోక, తాననుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించక, నిర్దిష్టమైన ప్రణాళిక, పట్టుదల, నిరంతర సాధనతో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాన్ని సాంధించి గ్రామ యువకులకు స్ఫూర్తి వంతంగా నిలిచాడు రాఘవేంద్ర. అలంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకుచదివి, వనపర్తిలో ఇంటర్, డిగ్రీ, బి.ఎడ్ , ఎమ్మెస్సీ (భౌతిక శాస్త్రం) ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో పూర్తి చేసుకున్నాడు. సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి మట్టిలో మాణిక్యం గా జూనియర్ లెక్చరర్గా ఎంపికైన రాఘవేంద్రను కుటుంబసభ్యులతో పాటు మిత్రులు శ్రీరాములు ,నరసింహారావు, ఆనంద్, జుభేర్,రమణ, రంగ, శేఖర్ తదితరులు అభినందనలు తెలియ జేశారు.

# తాటికుంటలో శివపార్వతుల కళ్యాణోత్సవం



మల్దకల్ /గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 1:

మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శుక్రవారం శివ స్వాములు, శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలోని శివ స్వాములు కలిసి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకుడు రామచంద్ర రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి హాజరై కళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు. మూడు సంవత్సరాల నుండి గ్రామంలో శివపార్వతుల కళ్యాణం జరిపించడం జరుగుతుంది అనంతరం భక్తాదులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సాయంకాలం నంది కోళ్ల సేవ పురవీధుల గుండా గుడి పల్లకి సేవా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సరస్వతీ మాత విగ్రహా ప్రతిష్ట మహెూత్సవం

కల్వకుర్తి మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :

పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో వాసవి క్లబ్ కల్వకుర్తి వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో రెండు లక్షల 50 వేల రూపాయలను ఖర్చు చేసి శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్టించారు శుక్రవారం పాఠశాల ఆవరణలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట మహెూత్సవాన్ని ఘనంగా జరిపారు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు దంపతులు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరికీ మంచి జరగడంతో పాటు విద్యాబుద్ధులు రావాలనే సంకల్పంతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించామని చెప్పారు వాసవి క్లబ్ వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలురి రమేష్ బాబు, కల్వ మనోహర్, కల్వ హరికృష్ణ, కలిమిచర్ల రమేష్, కలిమిచర్ల గోపాల్ శివ జగదీశ్వర్, కూన చంద్రశేఖర్, జూలూరి సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షుడు చిదిరి శ్రీలక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి అశోక్ కుమార్, కొండూరు కృష్ణయ్య, వీరమల్ల పాండు, చిత్తనూరు భరత్, ఎన్ ఆర్ శ్రీధర్ , శివ రాఘవేందర్ ,పిఎస్ఎన్ గుప్తా సరస్వతి శిశు మందిర్ పాలమూరు విభాగ్ అధ్యక్షులు ఓబుగారి శ్రీనివాసయ్యా, నాగర్ కర్నూలు జిల్లా సరస్వతి విద్యాపీఠం అధ్యక్షుడు శివశంకర్, మురళీధర్ రెడ్డి, గుగ్గిళ్ళ శంకర్, కూన కిషోర్, లక్ష్మారెడ్డి, రాము, సామల రాజేష్, వనంశెట్టి సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో ఏబిసిడి వర్గీకరణ సాధించుకుందాం



మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 01.

మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని, మాదిగ అమరవీరుల దినోత్సవంను ఘనంగా జరపడం జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నాయకులు మాట్లాడటం జరిగింది. అలంపూర్ తాలూకా కన్వీనర్ జయరాజు మాదిగ మాట్లాడుతూ..మార్చి ఒకటో తారీఖున అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని, ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు గాంధీ భవన్ తగలబెట్టి ఏబిసిడి వర్గీకరణకై అసలు బాసిన అమరవీరులకు పాదాభివందనం చేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అమరవీరులను స్మరించుకుంటూ వాళ్ళ త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పిస్తున్నామని చెప్పడం జరిగింది. అమరుడైన గాంధీభవన్ తగల బెడుతూ అమరుడైన పొన్నాల సురేందర్ మాదిగ, తనకు తాను అంటించుకుని చనిపోతూ కూడా నేను చనిపోతుంది నేను మా జాతి కోసం నేను చనిపోయిన జాతిలో ఒకటిగా మిగిలిపోతాను అని మీరంతా వర్గీకరణ కోసం పోరాటం చేయండి అని వర్గీకరణ చిరకాల కోరిక అని అన్నారని తెలిపారు. దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, ఇలా జాతి కోసం అమరులైన ప్రతి ఒక్కరికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోతిగంటి నరేష్ , పురుషోత్తం, కలుకుంట్ల సుందరాజు, సీనియర్ యువ

# ప్రపంచమే ఒక వైజ్ఞానిక కల్పన

## అవగాహన సదస్సులో ప్రొఫెసర్లు వీ రవీందర్,వీ కిషన్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి మార్చి 1:** శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రొఫెసర్ వి.రవీందర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులకు శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంపై కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జాయింట్ సెక్రెటరీ ప్రొఫెసర్ వి. రవీందర్, జోనల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. కిషన్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దైనందిక జీవితంలో సైన్స్ ఒక భాగమని, ప్రపంచమే ఒక వైజ్ఞానిక కల్పనని అన్నారు. విజ్ఞాన శాస్త్రం ఏ మూలాలకు వ్యాపిస్తుందో ఆయా మూలాల నుండి మూఢనమ్మకాలు దూరం అవుతున్నాయని, వైజ్ఞానిక పరిశోధనలకు సంబంధించినవి అందుబాటులో లేని రోజుల్లో సివి రామన్ ఈ దేశంలో పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి సాధించారని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధన శాలగా మన దేశం రూపాంతరం చెందుతుందని, నేడు మన నిత్యజీవితంలో ఉపయోగిస్తున్న వస్తువులన్నీ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతోనే తయారు చేయడం జరిగిందని వివరించారు. రాబోయే రోజుల్లో మీరు కూడా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంచుకొని గొప్ప గొప్ప ఆవిష్కరణలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు సూచించారు. అనంతరం తయారుచేసిన ప్రయోగాలను పరిశీలించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మంతపూరి రాజేష్ కుమార్, భూపాల్ రెడ్డి, ఉదయలక్ష్మి, మమత, రాజు, ప్రవీణ్, మొగిలి, రాజశేఖర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**తొర్రూరు, మార్చి 1 ( ప్రజా జ్యోతి ):** రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 40 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సంస్థ ప్రతినిధులు పూర్ణాచారి, రమాకాంత్, చందు రెడ్డి, రాజు, ప్రవీణ్, ప్రకాష్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ హితేష్, వైద్య సిబ్బంది వెంకన్న, అరుణ, వనజ, నౌసీన్, మరియ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

– మరిపెడ వైద్యాధికారి డా.గుగులోత్ రవినాయక్



**మరిపెడ,మార్చి01(ప్రజా జ్యోతి):** పిల్లల నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో, అంగవైకల్యం లేకుండా ఉండాలంటే తప్పనిసరిగా పోలీయో చుక్కలు వేయించాలని మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో మార్చి 3 వ తేదీన జరిగే పోలియో జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై వైద్య సిబ్బంది తోమరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లో అవగాహన ర్యాలీ, మానవహారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. రవి మాట్లాడుతూ వచ్చే ఆదివారం అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి రెండు చుక్కలు పోలియో వేయించాలని సూచించారు. మరిపెడ మండలంలో సుమారుగా 7209 మంది పిల్లలకు మొత్తం 34బూత్ లు అంగన్వాడీ, గ్రామపంచాయతీలలో, బస్టాండ్ లలో, ఒక మొబైల్ టీం తో ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో 2 చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా 4 వ, 5 వ తేదీన ఇంటి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్స్ డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, ఝాన్సీ, తరణి, సూపర్వైజర్స్ కృష్ణ, శోభ, లక్ష్మి, ఏఎన్ఎంలు మోహినమ్మ, ఝాన్సీ, కీర్తి, రాములమ్మ, రోజమణి, అంగన్వాడీ టీచర్స్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలి

– మండల భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకన్న



**మరిపెడ,మార్చి01( ప్రజా జ్యోతి ):** భవన నిర్మాణ కార్మికులు అంతా కలిసి ఏకతాటిపై ముందుకు సాగాలని, మన సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని మండల భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షుడు దరావత్ వెంకన్నఅన్నారు. శుక్రవారం మరిపెడ మండల భవన నిర్మాణం కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలం సంఘ కార్యాలయం ప్రారంభోత్సవం, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు అన్ని విధాల కార్మికులు మోసపోతున్నారని మన సంఘం, మన భవనం, మన కార్డులు మన హక్కులు మనమే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ధారావత్ వెంకన్న, ఉపాధ్యక్షులు బానోత్ మల్సూర్, గౌరవ అధ్యక్షుడు ఎర్రమళ్ళ కొండయ్య మేస్త్రీ, బొడ్డు వెంకన్న, గౌరవ సలహాదారులు అలవాల ఉపేందర్ ప్రజాపతి, పెద్ద బోయిన జనార్ధన్ సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు అలువాల మల్లేశం, గౌరవ అధ్యక్షుడు బోగోజు రత్నాచారి, ప్రధాన కార్యదర్శి గంజి శీను మేస్త్రీ, మార్బుల్ అధ్యక్షుడు పఠాన్ పాషా, ప్రధాన కార్యదర్శి పెయింటింగ్ అధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్ మేస్త్రీ, మండల కమిటీ కార్యదర్శి మట్టి మురళి మేస్త్రీ, బోడ శేషగిరి మేస్త్రీ, కార్యదర్శి షేక్ అమీన్ మేస్త్రీ, ఇమామ్ పాష మేస్త్రీ, గుండెపుడి లచ్చు మేస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీపీ బట్టు నాగరాజుకి సన్మానం

**గార్ల,మార్చి1(ప్రజా జ్యోతి):** గార్ల మండల ఎంపిపి గా ఇటీవల ఎన్నికైన బట్టు నాగరాజు ను తన చాంబర్ లో శాలువ తో ఘనంగా సన్మానించిన జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిటీసి లు మన్నేపల్లి సుగుణ దేవి, ధనియాకుల రాజకుమారి,మండల అధికారులు ఎంపీడీవో, ఎంపీఓ, సూపర్డెంట్ పిఆర్ఏఈ, టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మాలోత్ శివ నాయక్, ఉపాధ్యాయులు ఈరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దేవేందర్‌రెడ్డి



**తొర్రూరు, మార్చి 1 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొర్రూరు లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా హైదరాబాదులో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో దేవేందర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధు నియామక పత్రాన్ని అందజేశారు. దేవేందర్ రెడ్డి గతంలో ట్రస్మాలో జిల్లా కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన దేవేందర్ రెడ్డిని తస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయ ప్రకాష్, కార్యదర్శి యాకాంతం గౌడ్, కోశాధికారి వక్కంతుల అప్పారావు జిల్లా కార్యవర్గ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు ముందు వరసలో నిలుస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడిగా భూక్య వెంకన్న



**ఇనుగుర్తి మార్చి 01 (ప్రజా జ్యోతి):** మండలంలోని లాలు తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య వెంకన్నను తెలంగాణ రైతు హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ని యమిస్తూ రైతు హక్కుల రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ ఉత్త ర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా భూక్య వెంకన్న మాట్లాడు తూ తన నియామకానికి కృషి చేసిన జిల్లా కమిటీ సభ్యుల కు,రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్ప గించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని,ఆర్గనైజేషన్ అ భివృద్ధికి సహకరిస్తూ,ప్రగతి పథంలో తీసుకెళ్తానని తెలిపారు. అదే విధంగా రైతుకు నాణ్యమైన విత్తనాలు వచ్చేలా,ఎరువులు అందేలా రైతుల కు ఎలాంటి నష్టం లేకుండా,ప్రతి రైతుకు గిట్టుబాటు ధర అందేలా ఆర్గనైజేషన్ అందించే ఆదేశాలను పాటిస్తూ రైతులకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే అంబేద్కర్ ఆశయం సఫలీకృతం

### ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్: కల్వల శరత్



**భూపాలపల్లి బ్యూరో మార్చి 1 (ప్రజా జ్యోతి)** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణ లో నియోజక వర్గ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కాల్వల శరత్ మాదిగ మరియు జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ మాదిగ హాజరయ్యారు. కాల్వల శరత్ మాదిగ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన పాలకులు ఎస్సీల మధ్య అంతర్గతంగా పెరిగిన అసమానతలను తొలగించే ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు. రిజర్వేషన్లు దోచుకునే వర్గాలకే వత్తాసు పలికారని ఎస్సీలలో వెనుకబడిన కులాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమం స్థాపించిన తరువాతనే మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు జరిగిన అన్యాయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. మొదటి దశలో పెద్ద ఎత్తున పోరాటం చేసి వర్గీకరణ ను సాధించుకుంటే కొంత మంది స్వార్థపరులు సుప్రీం కోర్టు కెక్కి రద్దు చేయించారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని, ధర్మమైందని సమాజం యావత్తు అంగీకరించిందని ధర్మం గెలవాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు విజయ్ మాదిగ మాట్లాడుతు. ప్రస్తుతం ఉద్యమాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని ఈ నిర్మాణంలో పెద్ద ఎత్తున మాదిగ మరియు ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పార్లమెంట్ స్థాయి సమావేశానికి మందకృష్ణ మాదిగ ఈ నెల 8 తేదీ నాడు గోదావరిఖని వస్తున్న క్రమంలో ఈ ఐదు మండలాల ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యకర్తల సమావేశంలో పెద్దపల్లి ఎంఎస్ పి జిల్లా ఇన్చార్జి మంథని చందు పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్, మహదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, మల్హార్ రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్, మహ ముత్తారం మండల అధ్యక్షుడు రాజయ్య, కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి, పలిమెల మండల ఇన్చార్జి పత్తి మల్లేష్, సీనియర్ నాయకులు నల్ల బుగ ధర్మయ్య, మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల సదానందం, చింతకుంట్ల రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల నూతన తహసిల్దార్‌ను సన్మానించిన తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు



**గార్ల,మార్చి01(ప్రజా జ్యోతి)** గార్ల మండల నూతన తాసిల్దారు గారిని తెలంగాణ జన సమితి తరపున రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు, మండల కన్వీనర్ ఎడ్ల రాజేందర్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వినయ్ కుమార్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గారు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి



**మొగుళ్లపల్లి, మార్చ్ 01, ప్రజాజ్యోతి:** మండలంలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజమే లక్ష్యంగా మనమందరం పనిచేద్దామని మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి అన్నారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి అధ్యక్షతన మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో టాస్క్ ఫోర్స్ మండల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పోరండ్ల నాగరాణి మాట్లాడారు. మండలంలో 3341 మంది పిల్లలు 5 సంవత్సరంల వాళ్లు ఉన్నారని, వారందరికీ పోలియో చుక్కలు వేయడానికి మార్చి 3న 28 బూతులు మండల వ్యాప్తంగా నాలుగు కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పోలియో చుక్కలు వేసుకోని పిల్లలను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ సునీత, ఎంఈఓ ప్రభాకర్, పల్లె దవాకాన వైద్యాధికారులు డాక్టర్ సంధ్య, డాక్టర్ రాణి, డాక్టర్ యాస్మిని, డాక్టర్ సరళ, డాక్టర్ విద్యాసాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత!



**గార్ల,మార్చి1(ప్రజా జ్యోతి):** గార్ల మండల కేంద్రంలోని మసీద్ సెంటర్ ఏరియాలో రోజువారి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న గోపాలపురం శ్రీనివాసాచారి (49) అపస్మారకంగా గుండెపోటుతో మరణించాడు, దీనికి స్పందించిన శ్రీనివాస చారి స్నేహితులు పూర్వ విద్యార్థులు,1988, 89, దశదిన కార్యక్రమాలకు అందరూ కలిసి నగదు రూపేన సహాయం చేశారు, ఆధునిక యుగంలో స్నేహాలు, మంచితనాలు దూరమవుతున్న దృష్ట్యా ఆప్యాయత ,అనురాగాలు సహాయ సహకారాలు పెంపొందించుకోవాలని, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఉండాలని, భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, సామాజిక సేవకులు, పిడమర్తి ప్రసాద్,కత్తి కుమార్, తెల్లబోయిన రమణ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్ల అప్పి రెడ్డి, జంజాల సంపత్, మల్లికార్జున్, కాముని శ్రీను, ఉష రాజ్యలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్



**టేకుమట్ల మార్చి 01 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం సభ్యుడు బొల్లి కొండ వెంకటేష్ తండ్రి బొల్లి కొండ మల్లయ్య పెద్దకర్మ లో మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు దాసారపు సదానందం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలసి తన కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు సంఘం ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తూ తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మల దేవేందర్,గౌరవ అధ్యక్షులు బండ రఘుత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి గణేష్ రెడ్డి, ఆలే నాగేందర్, అంబరగొండ బుచ్చన్న, సోమిడి లింగమూర్తి, కొమురజు కుమార్, ఆకునూరి సతీష్, దాసారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 1 (ప్రజాజ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య అధ్వర్యంలో కోట రాజబాపు 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపిటిసి అకుతోట సుధాకర్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు ,యూత్ నాయకులు నవీన్,మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, సీనియర్ నాయకులు వామన్ రావు,రామారావు, కృష్ణమూర్తి యూత్ టౌన్ అధ్యక్షులు నయీమ్,యూత్ నాయకులు హరీష్, కృష్ణ మోహన్, స్వామీ,సమ్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్టాపర్ జర్నలిస్టు సుధాకర్‌గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిట్యాల( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 29,** జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనంసాక్షి స్టాఫ్ రిపోర్టర్ తడుక సుధాకర్ గౌడ్ ను అతని సోదరులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడుక కుమార్ గౌడ్, తడుక తిరుపతి గౌడ్ లను శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక భూమయ్య గౌడ్ (85) ఇటీవలే నారోగ్యంతో మృతిచెందారు. కాగా శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూమయ్య గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుమారులు, సీనియర్ జర్నలిస్ట్ తడుక సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తడుక కుమార్ గౌడ్, తడుక తిరుపతి గౌడ్ లను పలకరించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూమయ్య గౌడ్ మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘనపురం సింగిల్ విండో చైర్మన్ కన్నబోయిన కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రాజిరెడ్డి, బండి రాజు, మోర్తెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాం కుడికాలువకు నీటి విడుదల

నాగార్జునసాగర్ ,మార్చి 01( ప్రజాజ్యోతి):
నాగార్జునసాగర్ డ్యాం కుడికాలువకు తాగునీటి అవసరాల కోసం కేఆర్ఎంబీ, ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. రోజుకి 6



క్యూసెక్కుల నీరు చొప్పున మొత్తం మూడు టీఎంసీల నీటిని విడుదలకు అనుమతి ఇచ్చారు. సుమారు 9 రోజుల పాటు నీటి విడుదల సాగనుంది. కార్యక్రమంలో కేఆర్ఎంబీ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనే మా లక్ష్యం

అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న గ్యార నరేష్

ఆలేరు, మార్చి,01(ప్రజాజ్యోతి):
మాదిగ ఉద్యమంలో భాగంగా నిర్వహిస్తున్న అమరవీరుల దినోత్సవం సందర్భంగా దండోరా ఉద్యమంలో తమ హక్కుల కోసం పోరాటాలు చేసి మరణించిన తమ జాతి బిడ్డలకు నివాళులు అర్పిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ యాదాద్రి జిల్లా ఇన్చార్జి గ్యార నరేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో మాదిగ అమర వీరుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా




నివాళులు అర్పించారు. రాష్ట్ర నాయకుడు వంగపల్లి శ్రీనన్న నాయకత్వంలో ఎస్సీల ఏ బి సి డి ల వర్గీకరణ కోసం కృషి చేస్తామని, వర్గీకరణ కోసం పోరాటాలు చేసిన అమరవీరుల పోరాటాల స్ఫూర్తిగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఇన్చార్జి గ్యాదపాక మల్లేష్, గొల్లూరి ప్రభాకర్, బోడ శ్రీకాంత్, రామచెర్ల నర్సింగరావు, కొంపల్లి సందీప్ తదితరులున్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు

నిడమనూరు,మార్చి01(ప్రజాజ్యోతి):



నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన వేలంపల్లి రాధిక మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. 2023 ఆగస్టులో వేలంపల్లి రాధిక టీజీటీ, పీజీటీ, జేఎల్ (ఆంగ్లం)గురుకుల పరీక్షలు రాధిక వ్రాసింది. కాగా ఆమె పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చరర్(జేఎల్) ఉద్యోగాలకు అర్హత సాధించింది. రాధిక ప్రస్తుతం నిడమనూరు మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్నది. వేలంపల్లి రాధిక విజయం వెనుక తన భర్త కలుకూరి రామయ్య ప్రోత్సాహం ఎంతో ఉందని రాధిక తెలిపారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**మాజీ మంత్రి కేటీఆర్ కు అభివాదాలు తెలుపుతున్న పార్టీ నాయకులు. కేటీఆర్ కు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమైన బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు**

ఆలేరు, మార్చి01, (ప్రజాజ్యోతి):
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ





మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేపట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమంలో సందర్భంగా శుక్రవారం ఆలేరు పట్టణానికి చేరుకున్న ఆయనకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆయనకు తిలకం దిద్ది పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమెతోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్ర అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తూ తమపై బురదజల్లే ప్రయత్నాన్ని ఎండగడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి అన్ని విషయాలు ప్రజలకు చెబుతామని అన్నారు. తనకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లా మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మోట కొండూరు జెడ్పిటిసి పల్లా వెంకట్రెడ్డి, గుట్ట జెడ్పిటిసి తోటకూర అనురాధ, ఆలేరు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్ తదితరులున్నారు.

# ఆశల పల్లకీలో...

-కాంగ్రెస్ లో పదవుల పందేరం

-నామినేటెడ్ పదవులపై గంపెడు ఆశలు

-త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

-ఎంపీ ఎన్నికల పనితీరే గీటు రాయి

నిడమనూరు,మార్చి 01(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ లో పదవుల పందేరం ఇక ప్రారంభం కానుంది. రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇక నేతల దృష్టి పదవులపై పడింది. ఎంపీ ఎన్నికల అనంతరం పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులు భర్తీకి నోచుకోనున్నాయి. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచన చేస్తుంది. ప్రజాప్రతినిదులను గెలిపించుకునే బాధ్యత తమదేనంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించడాన్ని బట్టి ఎంపీ ఎన్నికల అనంతరం స్థానిక ఎన్నికల సంగ్రామం తథ్యమన్న సంకేతాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల్లో అలజడి మొదలైంది. తమ తమ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో ఎవరికి వారే నిమగ్నమయ్యారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ లో నూతనోత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.కాంగ్రెస్ లో పదవుల పందేరం తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల అనంతరం



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కొద్ది నెలలే అవుతున్నప్పటికీ ప్రస్తుతం తెరపైకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఆ ఎన్నికల పైనే దృష్టి సారించింది. గ్రామపంచాయితీ సర్పంచ్ పదవికాలం ముగిసినప్పటికి తిరిగి పంచాయితీ ఎన్నికలు నిర్వహించలేని సమయం లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామపంచాయితీలు నడుస్తున్నాయి. అయితే ఎంపీ ఎన్నికల అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలు ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహాలక్ష్మి, గృహజ్యోతి స్కీంలు ప్రారంభం సందర్భంగా మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేసిన కార్యకర్తల శ్రమను గుర్తిస్తామని, త్వరలో జరిగే సంస్థాగత ఎన్నికల్లో సర్పంచ్లు, వార్డుమెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్లను గెలిపించుకునే బాధ్యత తమదేనని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇక ఎంపీ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి తీరుతాయన్న వాస్తవం వెలుగు చూసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే తమ తమ వ్యూహరచనకు పదును పెట్టారు. నామినేటెడ్ పదువుల భర్తీ కూడా పెద్ద ఎత్తున చేపడుతున్న నేపథ్యంలో ఆశావాహులు ఆయా పదవులను కైవసం చేసుకునేందుకు తమ తమ నేతల ప్రసన్నంకై పావులు కదుపుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవుల భర్తీకై నోటిఫికేషన్ కూడా వెలువడింది. కొన్ని చిన్న చిన్న ఆలయ పాలకమండలి ఏర్పాటుకు కూడా నోటిఫికేషన్ విడుదల అయ్యింది. అయితే ఎంపీ ఎన్నికల అనంతరం నామినేటెడ్ పదవుల వ్యవహారం తేలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రంథాలయాలు, ఇతర ఆలయ పాలక మండలిలు, వక్స్ బోర్డు, వివిధ రాష్ట్ర స్థాయి చైర్మన్ మెంబర్ల వదవులు దక్కించుకునేందుకు ఆశావాహులు ఎవరికి వారే ప్రయత్నాల్లో ఉన్నారు.దాదాపు పదేండ్ల విరామం తరువాత అనేక పదవులు దక్కే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ నేతల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులను కూడా దక్కించుకునేందుకు పలువురు యత్నిస్తున్నారు. త్వరలో అన్ని రకాల కమిటీలు ఏర్పాటుకు నోచుకోనున్నాయని సాక్షాత్తు సీఎంనే ప్రకటించడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబుకుతోంది.

-ఎంపీ ఎన్నికల పనితీరే గీటు రాయి...

తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలోనే ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. కాంగ్రెస్ నేతలు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ , భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు అత్యధిక ఓట్ల మెజార్టీని తీసుకువచ్చేలా పార్టీ నేతలు దృష్టి సారించారు. ప్రధానంగా ఇద్దరు మంత్రులు నల్లగొండ జిల్లాకు చెందిన వారే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండడంతో వారికి కూడా ఈ ఎంపీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. అయితే ఈ ఇద్దరు మంత్రులు 2019 పార్లమెంటుఎన్నికలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి - భువనగిరి నుంచి బరిలో, ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు స్థానాలను నుంచి పోటీ చేసి ఇద్దరు రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందారు.అదేవిధంగా 2023నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. నల్లగొండ అసెంబ్లీ స్థానం నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోటీ చేసి విజయం సాధించారు.వీరు ఇద్దరు గెలవడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11నియోజకవర్గాల లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే విజయకేతనం ఎగురవేశారు. ఇక సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాత్రమే గెలుపొందారు. ఎంపీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ కే మెజార్టీ ఓట్లు దక్కే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే ఈ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో నేతల పనితీరును గీటురాయిగా పెట్టుకుని రానున్న స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో ప్రియార్టీ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో తమ తమ పనితీరును నేతల ముందు చూపించి లబ్దిపొందాలని కింది స్థాయి. నాయకులు, కార్యకర్తలు సైతం సమాలోచనలు చేస్తున్నారు.

# మీడియా స్వేచ్ఛను కాపాడాలి

ఇరిగేషన్ డీఈఈ పై చర్యలు తీసుకోవాలి

నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసిన డీజే ఎఫ్ కమిటీ

తుంగతుర్తి మార్చి 01 (ప్రజా జ్యోతి)
రాజకీయ నాయకులు, అవినీతి అధికారుల దాడుల నుంచి రక్షణ కల్పిస్తూ మీడియా స్వేచ్ఛను కాపాడాలని డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య డిమాండ్ చేశారు.దిశ జర్నలిస్టును దూషించి, వారిపై దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్యపై చర్యలు తీసుకోవాలంటూ డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తుంగతుర్తి జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మాట్లాడుతూ... వర్ధమానుకోట శివారులోని పెద్దిన్ చెరువు నీటిని కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు వృథా చేస్తున్నాడని రైతులు ఫిర్యాదు చేయగా చెరువు పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య విచారణ పూర్తికాకుండానే కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నించిన విలేకరులపై డీఈఈ దురుసుగా ప్రవర్తించి దూషించడం హేయమైన చర్యని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్తులు సామాన్యుల మనుగడ కోసం డీజేఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. అవినీతి అధికారులు దాడులు బెదిరింపులతో తమను అడ్డుకోలేరని ఇలాంటి హేయమైన చర్య వల్ల మొక్కవోని ధైర్యంతో ముందుకు



వెళ్తూ అవినీతి అధికారుల బాగోతాన్ని బట్టబయలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి. మజీద్, ఇరుగు సైదులు, ఆకారపు ఎల్లయ్య, గుండగాని రాము, దస్తగిరి, తడకమళ్ళ రమేష్, బొమ్మరబోయిన శ్రీనివాస్, తడకమల్ల సురేష్, కొండగడుపుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి

ఆలేరు మార్చి,01 (ప్రజాజ్యోతి):
ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తక్షణమే స్పందించాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని వైయస్ ఎన్ గార్డెన్ లో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని అన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తక్షణమే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ ప్రకటన ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు పూర్వం అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మూడేళ్లుగా ఈ ప్రాంత ప్రజల ఓట్ల కోసం అలవి కాని హామీలను ఇచ్చారని, ఈ డివిజన్లో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలను వేరే ప్రాంతానికి తరలించి అన్యాయం చేశారని, దీర్ఘకాలంగా ఆలేరు లో ఉన్న సమస్యలను పట్టించుకోకుండా అన్ని రంగాలలో ఆలేరుకు అన్యాయం చేసిన వారేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు అభివృద్ధి ఎండమావులుగా మిగిలాయని అన్నారు. ఆలేరు పట్టణం రెండు భాగాలుగా విడదీసిన పుణ్యం గత పాలకుల దేనని, మూడేళ్లుగా ఆలేరు పట్టణంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే గా ఎన్నికైన బీర్ల ఐలయ్య అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఆలేరులో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం కృషి చేయాలని, ఆలేరు మున్సిపల్ నూతన కార్యాలయం నిర్మాణం



వెంటనే చేపట్టాలని అన్నారు. ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రకటన రాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, ఎండి సలీం, కళ్లెపు అడవయ్య, కిమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, ఎండి కుర్శిద్ పాషా, గ్యార నరేష్, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, కటకం రవి తదితరులు ఉన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ నూతన చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ కు మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

భువనగిరి,మార్చ్ 1(ప్రజాజ్యోతి)



భువనగిరి పట్టణ 29వ వార్డు కౌన్సిలర్ గా గెలిచి ఇప్పుడు భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన పోతం శెట్టి వెంకటేష్ కు మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించి ప్ర ప్రథమ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ 29వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలిచి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో భువనగిరి పట్టణ ప్రథమ పౌరుడు కావడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే పట్టణం లో ముస్లిం మైనారిటీ ల సమస్యలు పరిష్కారం చేయాలనీ చైర్మన్ ను కోరడం జరిగిందని అన్నారు. అలాగే నూతన చైర్మన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ లు ఇంత పెద్ద ఎత్తున సన్మాన సభ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని వారికి రుణపడి ఉంటానని మైనారిటీ ల ప్రతి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎండీ, ఇస్తియాక్ అహ్మద్ గయాజ్ ఉద్దీన్,సిరాజ్,ఖాజా,ఇస్లాంపూరమసీద్ కమిటీ అధ్యక్షులు జాకిర్,సభ్యులు ఎండీ,అసద్ అలీ డాక్టర్ లియకత్,సబ్ ఇన్స్పెక్టర్ నుస్రత్,మన్నాన్, బర్కత్,అలీం,అవేస్ చిస్తీ, మజహర్ ఆసిమ్,ఆసిఫ్ కామిల్,రెహాన్ షరీఫ్ రాషెద్, ఆదిల్,రిజ్వాన్ హనీఫ్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలి

**మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా నీరు పెట్టాలి**
**ఉపాధి హామీ పథకం కింద వీలైనంత ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ మార్చి 01(ప్రజాజ్యోతి):
వేసవి కారణంగా గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు సూచనలను చేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్లను పూర్తిగా ప్రత్యేక అధికారులు వారి నియంత్రణలో ఉంచుకోవాలని, ప్రతి గ్రామానికి తాగునీటి వనరులను గుర్తించాలని, పూర్తిగా క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే తాగునీటిని ప్రజలకు అందించాలని, ఎక్కడైనా పంపులు మరమ్మతుకు వచ్చినట్లయితే మరమ్మతులు చేయించాలని, నీరు వచ్చేందుకు అవకాశం ఉన్న బోర్లను మాత్రమే ఫ్లషింగ్ చేయాలని, కొత్త బోర్లు వేయవద్దని ఆదేశించారు ప్రతి గ్రామానికి సవరించిన సూక్ష్మ ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని,





అదేవిధంగా మొక్కల చుట్టూ బియ్యపు పొట్టు, మట్టితో కలిపి చెట్ల చుట్టూ వేస్తే తేమగా ఉండడానికి అవకాశం ఉందని, ప్రకృతి వనాలు, మొక్కలు ఎక్కువ ఉన్నచోట ఆ విధంగా చేయాలని, నర్సరీలు సరైన విధంగా నిర్వహించాలని, ప్రతి నర్సరీలో తప్పనిసరిగా మొక్కలకు ఎండ తగలకుండా నీడ వేయించాలని, క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాలలో పనులను గుర్తించడమే కాకుండా, కూలీలు చేసే పనులను పెంచాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ,ఫారం పాండ్స్, చెరువుల పనులు గుర్తించినట్లయితే రాబోయే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకుగాను ప్రతి గ్రామానికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లి శానిటేషన్ తో పాటు, తాగునీరు, మొక్కలకు నిరంతరం నీరు అందించడం, వీధిలైట్లు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలపై ఫోటోలను అప్లోడ్ చేయాలని...... ప్రజాపాలనకు సంబంధించి అన్ని ఎంపిడిఓ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామపంచాయతీలలో ఆస్తిపన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మార్చి చివరినాటికి నూటికి నూరు శాతం పన్ను వసూలు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఇంకా వివరాలు పంపించాల్సిన గ్రామాలు తక్షణమే పంపించాలని, పట్టణ ప్రాంతాలలో ఈ పథకం కింద వీలైనంత ఎక్కువమంది చేతివృత్తుల దారులు ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపి ఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ జూమ్ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



రెంజల్ (ప్రజా జ్యోతి),మార్చ్ 01 : రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ డి ఈఈ మున్ని నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా, పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోరు మోటర్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు కాలనీలలో నీటి పొదుపుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ భవానీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైల్స్ పంపిణీ

రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో లయన్ పావులూరి వెంకటేశ్వరరావు వారి సహకారంతో రుద్రూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఫైల్స్ లను పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు చల్లని మిక్స్ ఫ్రూట్ జ్యూస్ ను కూడా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని వారి పరిధిలో ఎన్నో స్కూల్స్ ఉండగా రుద్రూర్ స్కూల్ ని ఎంచుకొని విద్యార్థిని, విద్యార్థులకు విలువైన ఫైల్స్ ని విద్యార్థుల ముఖ్యమైన సర్టిఫికెట్లు భద్రపరచుకోవడాని కొరకు ఇంత దూరం వచ్చి వారికి ఇవ్వడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అదే విధంగా రాబోయే యాన్యువల్ ఎగ్జామ్స్ లో పిల్లలు 10వ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించిన వారికి ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున పారితోషకం కూడా ఇస్తానని వారు మాట ఇవ్వడం విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపడం ఎంతో సంతోషంగా ఉందని లయన్ పారూరి వెంకటేశ్వరరావుకు, భవాని క్లబ్ మెంబర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని అధ్యక్షులు లయన్ ఎం.సాయిబాబా గౌడ్, కార్యదర్శి పల్లెంపాటి శ్రీధర్, సభ్యులు అంతయ్య, పాఠశాల అధ్యాపక సిబ్బంది కె.శంకర్, జి.రాములు, బి.గంగారాం, టి.రామగౌడ్, పి.రాములు, డి.కవిత, ఆర్.సాయిబాబా, పుల్లారెడ్డి, రజిని, సోఫియా, అంబర్ సింగ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సారూ.. జర ఇదర్ దేకో

- త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు
- చాలా చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు
- నిద్రమత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ అధికారులు

రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) : అసలే ఇప్పుడు రాబోయేది వేసవికాలం కావడంతో గ్రామాలల్లో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన అధికారులు త్రాగు నీటి గురించి పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని 10 వ వార్డులో గత ఇరవై రోజుల నుండి త్రాగు నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులను నియమించిన కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. పంచాయతీ పాలన గాడి తప్పుతుందని కాలనీవాసులు మండిపడుతున్నారు. 10 వ వార్డులో త్రాగు నీటి సమస్యపై గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారి కూడా గ్రామంలోని సమస్యలపై దృష్టి సారించకుండా నిర్లక్ష్యం వహిస్తూ నిద్రమత్తులో మునుగుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అలాగే మిషన్ భగీరథ పైపులు చాలా చోట్ల లేకెజీలు కావడంతో కూడా త్రాగు నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పైప్ లైన్ లికేజీ మరమ్మతులు చేయకుండా మిషన్ భగీరథ అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామ ప్రజల సమస్యలను తీర్చడం కొరకు ప్రత్యేక అధికారులను నియమిస్తే, సమస్యలపై అసలే శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం వహించడం సమాంజసం కాదన్నారు. త్రాగు నీటి సమస్య పై మిషన్ భగీరథ డిఇ కి చరవాణిలో సమాచారం అందించగా త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇంకా త్రాగు నీటి సమస్యను పరిష్కరించలేదు. ఇలా ఉంది అధికారుల పనితీరు.. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారి వెంటనే స్పందించి 10 వ వార్డులో త్రాగు నీరు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# హస్తం, కమలం మధ్యే వార్

- పట్లోళ్ల శేఖర్ రెడ్డికి గతంలో బీజేపీ క్యాడర్‌తో మంచి సంబంధాలు





బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 1 త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముమ్మరం చేశాయి.గెలుపే లక్ష్యంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పరిగణలోకి తీసుకుంటున్నాయి.ఈ సారి ఎన్నికలు జహీరాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ బీజేపీ మధ్యే పోటీ వుండనుందని చర్చ జరుగుతున్న నేపథ్యంలో.అభ్యర్థుల ఎంపికలో ఇరు పార్టీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ పట్లోళ్ల శేఖర్ రెడ్డిని బరిలో నిలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఎన్నికల్లో బీజేపీ క్యాడర్ ని కాంగ్రెస్ లోకి తీసుకుని వచ్చే సత్తా శేఖర్ రెడ్డికి ఉందని పట్లోళ్ల శేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపితే బీజేపీ ని ఓడించటం సులువు అవుతుందని కాంగ్రెస్ పార్టీ లో జోరుగా ప్రచారం జరుగుతుంది.వ్యూహ రచనలో తండ్రిని మించిన తనయుడిగా పేరున్న శేఖర్ రెడ్డి ని పార్లమెంట్ బరిలో నిలిపేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకోనుందని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# డీసీసీ అధ్యక్షుడుని సన్మానించిన కౌన్సిలర్ కన్నయ్య



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 01. కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ను 46వ వార్డు కౌన్సిలర్ కోయాల్కర్ కన్నయ్య బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసినారు. కన్నయ్యను జిల్లా అధ్య క్షులు అభినందించారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు తాటి మెడికల్ రాజు. కందుకూరి సుధాకర్ గౌడ్. సురేష్. శ్రీనివాస్. లక్ష్మణ్. నర్సింగ్. సాయి. హుస్సేన్. ఆకుల భాస్కర్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హరితహారంలో విషపు మొక్క

- పక్షులు వాలని మొక్కపై మక్కువ ఎందుకో? - వీటితో పర్యావరణానికి హాని
- క్యాన్సర్, శ్వాసకోశ, గుండె వ్యాధులకు మూలం - కరోనా లేక కార్పసా
- నాటింది లెక్కల కోసమేనా.. ప్రజా ఆరోగ్య అవసరం లేదా
- కోనో పేరు చెబితే అనేక దేశాలు బెంబేలు - ఈ మొక్కలతో భవిష్యత్ తరాలకు ముప్పే
- వీటిని వెంటనే తొలగిస్తే ప్రజలకు ఎంతో మేలు - పట్టించుకోని ప్రత్యేకాధికారులు



రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) : ఆ మొక్క చూసేందుకు ఎంతో అందంగా ఉంటుంది. నాటితే ఏపుగా పెరుగుతుంటాయి. కొద్ది రోజుల్లోనే గుబురుతో మొత్తం కమ్మేస్తాయి. చల్లని గాలినిస్తాయి. సేద తీరేందుకు మంచి నీడను కూడా ఇస్తాయి. కానీ ప్రజల ఆరోగ్యానికి నష్టం చేస్తుందని ప్రపంచంలో అనేక దేశాలు నిషేధించిన మొక్క అయిన మన తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా నాటేస్తున్నారు. హరితహారంలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని రాయకూర్ క్యాంప్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనంతో పాటు మండల కేంద్రంలోని పలు పల్లె ప్రకృతి వనాలల్లో ఈ విషపూరిత మొక్కలు నాటారు. ఆ చెట్టు గాలి పీల్చితే అనారోగ్యం పాలు కావాల్సిందే. ముట్టుకుంటే అంతే సంగతులు, ఆ మనిషి ఒళ్లంతా ఎలర్జీ లక్షణాలు ఏర్పడతాయి. నీడన ఉంటే శ్వాస కోసం ఇబ్బందులు కలుగుతాయి. ఒక రకంగా చెప్పాలంటే భూమి మీద పెరిగే విషపు మొక్క అది. దాని పేరు కోనో కార్పస్, ప్రజా శ్రేయస్సు పై కనీస ఆలోచన లేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ హరితహారం పేరుతో విస్తృతంగా కోనో కార్పస్ మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటింది. అది నిషేధిత మొక్క అని తెలిసినప్పటికీ కూడా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ రాష్ట్రం మొత్తం గత ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నాటారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైంది ఇప్పుడు పరిస్థితి, వాతావరణ సమస్యలు, ప్రజలకు అనేక రకాల వ్యాధులకు కారణం కలిగి, జీవరాశులకు ఇబ్బందికరంగా మారుతుంటే, నిద్ర నుండి లేచిన పిచ్చోడిలా లబోదిబో అని మొత్తుకుంటే ప్రయోజనం ఏముంటుంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి మారుమూల పల్లెల దాకా ఇప్పుడు ఆ మొక్కలు విస్తృతంగా పెరిగిపోయాయి. ఆ మొక్కలు నాటేందుకు ఎంత ప్రయాసపడ్డారో, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారో, తొలగించేందుకు కూడా అంతటి ప్రయాస పడాల్సిన పరిస్థితి ఏర్పడింది అవగాహన లేని అధికారులు పాలకులతో.. ఇప్పటికైనా అధికాకారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలల్లో ఉన్న కోనో కార్పస్ వంటి విషపూరిత మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే



మహ్మద్ నగర్ మార్చి 1 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని పి ఎ సి ఎస్ గున్కల్ సొసైటీ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించామన్నారు. త్వరలోనే రైతులకు రుణ మాఫీ చేస్తామని అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగమైన మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇచ్చే పథకాన్ని కూడా అమలు చేస్తామని తెలియజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కూడా రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. హన్మంత్ షిండే 15ఏళ్లు ఎమ్మెల్యే గా పని చేసి జుక్కల్ ను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో రోడ్లు, స్కూల్స్, హాస్పిటల్స్ ఇలా ఏవి చూసినా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిచ్కుందలో ఎలక్షన్స్ కు ముందు హడావిడిగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని రోడ్డు తవ్వి వదిలేయడంతో రోడ్డు పక్కన షాపులు నడుపుకుంటున్న వారు, రోడ్ల మీద వెళ్లే ప్రజలు దుమ్ము ధూళితో నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచాక ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించానని అతి త్వరలోనే పనులు మొదలవుతాయాని ప్రజలకు హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం విఫలం విఫలమైందన్నారు. జుక్కల్ నియోజకవర్గానికి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు త్రాగు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సర్వే చేసి చూస్తే ప్రజలకు త్రాగు నీరు అందించడానికి సుమారు 500 బోర్లు వేయాల్సి వస్తుందని తెలిపారు. అయినప్పటికీ ఎండాకాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రతి ఇంటికి త్రాగు నీరు అందిస్తామనీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్, మల్లయ్యగారి ఆకాష్, అజయ్ రెడ్డి, జగన్, రమేష్ గౌడ్, సునీల్, మహేష్, సోను, మల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

# చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



నిజాంసాగర్ మార్చి 1 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామం లోని సంక్షేమ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆకస్మిత తనిఖీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు. పాఠశాలలో డ్రైనేజీ సమస్య మరియు ఇతర సమస్యల గురించి ఉపాధ్యాయులు జుక్కల్ ఎమ్మెల్యేకి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 01. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి షేక్ సలాం, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

### హనుమాన్ విగ్రహ

# ఏర్పాటుకు భూమి పూజ



(ప్రజాజ్యోతి నందిపేట్) నందిపేట్ మండలంలోని లక్కంపల్లి గ్రామంలో భారీ హనుమాన్ విగ్రహ ఏర్పాటు కొరకు శుక్రవారం గ్రామస్తులు భూమి పూజ చేసారు. ప్రజల కోరిక మేరకు విగ్రహ ఏర్పాటు కొరకు భూమి విరాళంగా ఇవ్వడమే కాకుండా తన స్వంత డబ్బులతో విగ్రహాన్ని తయారు చేయిస్తున్న మాజీ సర్పంచ్ ప్రసాద్ రావు దంపతులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు....ఇట్టి కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భోజన్న, రాజు, కాడెన్న, శ్రీకాంత్, సురేష్,సాగర్, సుదర్శన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు



రుద్రూర్, మార్చ్ 1(ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తెరాస సీనియర్ కార్యకర్త అగు కోర్బ శ్యామ్ గురువారం రాత్రి బాన్సువాడలో ఏర్పాటు చేసిన బీజేపి సభలో ఎండల లక్ష్మినారాయణ, వెంకట్రాంరెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, అరుణక్క సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాబ్లీ గేట్ల ఎత్తివేత

# దిగువకు నీరు విడుదల



రెంజల్ (ప్రజా జ్యోతి),మార్చ్ 01 : తెలంగాణ- మహారాష్ట్ర ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం మేరకు బాబ్లీ గేట్లను ఎత్తివేసి, దిగువకు నీటిని విడుదల చేపట్టారు. శుక్రవారం తెలంగాణ సరిహద్దు ప్రాంతమైనటువంటి రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదిలోకి యువ ప్రాంతం నుండి 0.6 నీరు బాబ్లీ గేట్లు ఎత్తి వేయడంతో నదిలోకి నీరు చేరినట్లు అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇరు రాష్ట్రాల ఒప్పందాల మేరకు మార్చ్ ఒకటి నుండి అక్టోబర్ 30 వరకు నది ప్రభాకర్ ప్రాంతాల్లో అవసరాన్ని మేరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

### పోగొట్టుకున్న

# సెల్ ఫోన్‌ను బాధితుడికి అందజేత




నాగిరెడ్డిపేట మార్చి 1 (ప్రజా జ్యోతి) నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపేట్ గ్రామానికి చెందిన మంగలి అరవింద్ గత 10 నెలల క్రితం తనయొక్క మొబైల్ ఫోన్ ను గోపాలపేట్ గ్రామంలో పోగొట్టుకున్నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడి వివరాలు నమోదు చేసి బ్లాక్ చేయగా.. తాజాగా టెక్నాలజీ ద్వారా ఫోన్ ను గుర్తించి శుక్రవారం బాధితుడికి అందజేసినట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు . ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లోఅప్పగించాలన్నారు.

## సర్వే చేసేటపుడు రెవెన్యూ స్కెచ్

# గూగుల్ మ్యాప్ తప్పనిసరి

* జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు



**మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లాలో పట్టా భూమి కొలతల కొరకై దరఖాస్తు చేసుకున్న భూ సంబంధిత ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలి సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు శివకుమార్ శేఖర్ వర్మ సుజాత ఫారెస్ట్ సూపరింటెండెంట్ సంబంధిత మండల సర్వేయర్లతో పట్టా భూమి కొలతల కొరకై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు విషయంలో, ఫారెస్ట్ రెవెన్యూ బౌండరీస్, ప్రభుత్వ భూములను గుర్తించడం సంబంధిత విషయాలపై అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 259 ఎఫ్ లైన్ దరఖాస్తులు పెండింగ్లో ఉండగా 49 దరఖాస్తులు మాత్రమే క్లియర్ చేయడం జరిగిందని పెండింగ్లో ఉన్న పట్టా భూమి కొలతల దరఖాస్తులను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ప్రభుత్వ భూముల గుర్తింపు వేగం పెంచాలని సర్వేలో ఏదైనా సమస్య నెలకొని రిజెక్ట్ చేసిన పక్షంలో దీనికి సంబంధించిన సమాచారం క్లియర్ గా తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నివేదికలు పక్కాగా ఉండాలని ప్రభుత్వ భూమి కబ్జాకి గురైందని ఎక్కడి నుంచైనా ఫిర్యాదు అందిన పక్షంలో ఉపేక్షించేది లేదని సర్వేయర్ లను హెచ్చరించారు. సర్వే చేసేటప్పుడు బౌండరీస్ పక్కాగా నమోదు చేయాలని వీటితోపాటు రెవెన్యూ స్కెచ్ గూగుల్ మ్యాప్ తప్పనిసరి అని తెలిపారు. అసైన్డ్ భూములు పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం జరుగుతుందని వాటిపై దృష్టి సారించాలన్నారు ఫారెస్ట్ బౌండరీ డిస్ట్రిబ్యూట్స్ పై ఫారెస్ట్ ల్యాండ్ సర్వే సమన్వయంగా వ్యవహరించాలని చెప్పారు సర్వేయర్లు సర్వే చేసేటప్పుడు మార్కింగ్ చాలా ఇంపార్టెంట్ గా గుర్తించాలని ఆ భూమి నేషనల్ హైవే ,ఆర్ అండ్ బి రోడ్ ఎంత దూరంలో ఉన్నదనేది గూగుల్ మ్యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు ప్రభుత్వ నిబంధనలు సర్వే యాక్ట్ అమలు చేయాలన్నారు.డాష్ బోర్డ్ చెకింగ్ ప్రకారం ఏ సర్వేయర్ దగ్గర ఎన్ని దర ఖాస్తులు పెండింగ్ ఉన్నాయ్ అనేది పరిశీలన చేసుకోవాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ శివకుమార్ ను ఆదేశించారు వచ్చే సమా వేశంలో ఈ సమస్యలపై పురోగతి కనిపించాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవని హితబోధ చేశారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



*మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈరోజు తో రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వా లని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించడం జరిగింది. సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ... మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు రాకుండా ఏ రకంగా జీవిస్తారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ సప్లై, ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ కార్మికులు నెల జీతం పైనే ఆధారపడ్డ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని, అయినా అధికారులు పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదని, ట్యాక్స్ వసూలు అయితే తప్ప జీతాలు ఇవ్వలేమని అధికారులు చెప్పడం సరైనది కాదని, ల్ అందుకే కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ (సీఐటీయూ) నాయకులు కామయ్యా, యశోదమ్మ, మోహన్ తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నూతన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ను సన్మానించిన నవనిర్మాణ ప్రజా సమితి వ్యవస్థాపకులు



**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర నూతన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుసైయిని నీ గురువారం సాయంత్రం వారి నివాసంలో అభినందన సభ కార్యక్రమంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర నూతన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమించి సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి వ్యవస్థాపకులు మొహ్మద్ అల్లావుద్దీన్, సయ్యద్ జమీరుద్దీన్, శాలువా మరి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో వక్ఫ్ బోర్డ్ కి సంబంధించిన సమస్యలపై చర్చించారు. అదేవిధంగా అనేక సమస్యలను పరిష్కరిస్తామని వారు కూడా సంపూర్ణంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పూర్తి చైర్మన్ పదవులను ఖాళీ చేసిన తర్వాత మొట్టమొదటిసారి వక్ఫ్ బోర్డ్ ని నియమించడం హర్షనీయం అని పేర్కొన్నారు. అదే విధంగా గత ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు కావున ఇప్పుడు సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రయత్నించాలని కోరారు.

# మార్కెట్ కమిటీలపై ఆశావహుల కన్ను

* రిజర్వేషన్ లు ఖరారుతో నేతలో ఆశలు
* జనరల్ స్థానాలకు పోటాపోటీ
* మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు




**జగదేవపూర్, మార్చి 1(ప్రజాజ్యోతి):**మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ లు ఖరారు కావడంతో జిల్లాలో నామినేట్ పదవులపై కాంగ్రెస్ నేతలు ఆశలు పెంచుకుంటున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు 16 మంది సభ్యులు పదవుల కోసం పందేరాలు ప్రారంభం అయ్యాయి. జిల్లాలో 14 మార్కెట్ కమిటీలకు పోటీ పడుతున్నారు. పదవుల కోసం ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇన్ ఛార్జీ మంత్రి సురేఖ, జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ చుట్టు ప్రదక్షిణలు ప్రారంభించారు. జిల్లాలో రిజర్వేషన్లు 14 స్థానాలకు రెండు ఎస్సి, ఒకటి బిసి 11 జనరల్ ఖరారు అయ్యాయి. దీంతో జనరల్ స్థానాలకు పోటీ ఎక్కువగా ఉంది. ప్రధానంగా మార్కెట్ పదవులు ఆశిస్తున్న వారి జాబితా రోజుకు ఎక్కువగా పెరుగుతుంది. వీరిలో ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చైర్మన్ పదవులకు ఆశిస్తున్నారు. చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు పోటీ తీవ్రంగా ఉండనుంది. అయితే మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న గ్రామాల నేతలు పదవులను దక్కించుకోవడానికి ముఖ్య నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గజ్వేల్ నియోజక వర్గంలో గజ్వేల్ తో పాటు వంటిమామిడి కొండపాక మార్కెట్ కమిటీలు ఉన్నాయి. గజ్వేల్ మార్కెట్ కమిటీ జనరల్ స్థానం కావడంతో చైర్మన్ పదవి దక్కించుకోవడానికి జగదేవపూర్, గజ్వేల్ మండలాల నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గజ్వేల్ కు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డికి సన్నిహితంగా ఉండే జగదేవపూర్ కు చెందిన సీనియర్ నేత మార్కెట్ కమిటీ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే కొండపాక మార్కెట్ కమిటీ రిజర్వేషన్ జనరల్ కావడంతో ఇక్కడ కూడా పోటీ తీవ్రంగా ఉంది. చైర్మన్ వైస్ చైర్మన్ కోసం అర డజన్ మంది ప్రయత్నాలు చేస్తున్నారు. వంటిమామిడి మార్కెట్ కమిటీ ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో వర్గల్, ములుగు, మర్కూక్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ నాయకులు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ముంపు గ్రామాలకు చెందిన ఇద్దరు నేతలు తమకే చైర్మన్ పదవి కావాలని నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. చైర్మన్ వైస్ చైర్మన్ లకు తీవ్ర పోటీ నెలకొంది. ఏదీ ఏమైనా మార్కెట్ కమిటీ రిజర్వేషన్లు ప్రకటనతో కాంగ్రెస్ పార్టీలో పదవుల హడావిడి ప్రారంభమైంది. పదవుల కోసం ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## తొలగించిన స్టాఫ్ నర్స్లను వెంటనే వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ తొలగించిన వందమంది స్టాఫ్ నర్సులను ఎన్ హెచ్ఎం లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ మికిలి నేని మను చౌదరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 19వ తేదీ నుండి విధుల్లో నుండి తొలగించిన వందమంది స్టాప్ నర్సులను విధుల్లోకి తీసుకోవాలని పలుమార్లు అప్పటి కలెక్టర్ కానీ దృష్టికి తీసుకెళ్ళగా, రాష్ట్రంలో సంబంధిత డి ఎమ్ ఈ కి,ఆరోగ్యశాఖ కార్యదర్శి కి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ల ను కలిసిన సందర్భంగా స్థానిక డి ఎమ్ డి హెచ్ ఓ కి ఫోన్లో మాట్లాడి వందమంది స్టాఫ్ నర్స్ వెంటనే ఎన్ హెచ్ ఎమ్ లో వీధిలోకి తీసుకోవాలని తెలపగా తర్వాత డిఎంఎన్ డిహెచ్ఓను కాశీనాథ్ ని కలిసిన సందర్భంగా ప్రభుత్వం నుండి గాని ప్రిన్సిపల్ సెక్రటేరియట్ నుండి గాని నాకు ఎలాంటి ఆర్డర్ రాలేదని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన కరోనాకాలంలో ప్రజలకు సేవలు అందించిన స్టాఫ్ నర్స్ తొలగించడం సరికాదని ఇలాంటి పరిస్థితుల్లో వారిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాల్సినపోయి తొలగించడం సరికాదన్నారు.లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తాడికొండ రవి, స్టాఫ్ నర్సులు సంపత్, తార, గీత, బాల్ లక్ష్మి, అనిత, సౌందర్య, అరుణ, లావణ్య, రాజ్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 5న చలో సంగారెడ్డి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి



**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** శుక్రవారం న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ముంగి ఆశ్రమం లో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా మాజీ జిల్లా కార్యదర్శి నౌబాద్ జగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా నౌబాద్ జగన్నాథ్, ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ... మార్చ్ 5వ తేదిన మన భారత ప్రధాని నరేంద్రమోడీ అనేక అభివృద్ధి పథకల కోసం జాతికి అంకితం చేస్తున్నారు. అందులో భాగంగా హైదరాబాద్ ఐ ఐ టి మరియు సంగారెడ్డి నుండి నాందేడ్ హైవే కావచ్చు అనేక పథకలు మన సంగారెడ్డి తో పాటు యావత్ తెలంగాణకు అంకితం చేస్తున్నారు. ఈ సందర్బంలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడము జరుగుతుంది. ఈ సభ కు న్యాల్ కల్ మండలంలోని అన్ని గ్రామాలు మరియు తండాల నుండి ప్రజలు బీజేపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి శివాజి రావు పాటిల్, ఎకనాథ్ రావు ఈరన్న, శ్రీనివాస్ రెడ్డి, పవన్ మహారాజ్, కాశినాథ్ పాటిల్, రాహుల్ పాలింకార్, మల్లేష్, బీమన్నా, రాము, మల్లేష్, ఖలీల్బూర్,శ్రీకాంత్ ముదిరాజ్ నర్సింహా, సచిన్, సతీష్ గుప్తా, వాసు, చందు, దౌలప్ప, నగేష్ తదితరులు ఉన్నారు.

## మార్చ్ 5న చలో సంగారెడ్డి...



**మనోహరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ మనోహరాబాద్ మండలం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈనెల 5వ తేదిన సంగారెడ్డి లో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ కు జన సమీకరణ ఏర్పాటు కోసం శుక్రవారం, సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి,కార్యక్రమము ముఖ్య అతిథి గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్,మండల ఉపాధ్యక్షులు కొలుతూరి నరేష్ గౌడ్, కుమ్మరి కృష్ణ,ఓబిసి మోర్చా అధ్యక్షులు హరిబాబు గౌడ్, భూత అధ్యక్షులు రాజేష్,సాయికిరణ్,శంకర్,మూల శ్రీశైలం, ఎల్ చంద్రశేఖర్ గౌడ్,వరుగంటి మురళి,సురేందర్ రెడ్డి, విజయ్,కిరణ్, కాలాకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరు చిన్న మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతిని అమలు చేసిన ప్రభుత్వం

* ౨౦౦ యూనిట్ల లోపు ఉచిత విద్యుత్
* విద్యుత్ ఏఈ కృష్ణ



**మనోహరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల విద్యుత్ సౌకర్యం గృహ జ్యోతి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. శుక్రవారం, మనోహరాబాద్, మండలంలో 17 గ్రామపంచాయతీ గ్రామాలలో గృహజ్యోతి విద్యుత్ 200 యూనిట్ల వరకు ఉచితంగా పొందవచ్చు అని విద్యుత్ అధికారి ఏఈ కృష్ణ తెలిపారు. గృహ జ్యోతి తో పాటు 500 కే వంట గ్యాస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా గృహ జ్యోతి వంటగ్యాస్ అమలు కాని వారు నిరుత్సాహ పడద్దని పథకాలు అమలు కాని వారు. స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ఆరోగ్యారంటీల దరఖాస్తు చేసుకున్న రిసిప్ట్ తీసుకొని ఎంపీడీవో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ అధికారి ఏఈ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ రాజ మల్లేశం, ఏడి రాజేందర్, లైన్మెన్ అశోక్, చందు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తండ్రిని కొట్టి చంపిన కొడుకు



**మనోహరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కూచా రం గ్రామానికి చెందిన చంద్రయ్య (48) తన కొడుకు ప్రశాంత్ తాగు డుకు బానిసై జూలయిగా తిరగడంతో ఎన్నిసార్లు చెప్పినా వినకుండా తాగి వచ్చి తన తండ్రి చంద్రయ్యను కొడుతుండేవాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం,మధ్యాహ్నం చంద్రయ్య పడు కుని ఉండడంతో ఫ్యాన్ ఆన్ చేసే విషయంలో ఇద్దరికి గొడవ కావ డంతో చంద్రయ్యను తన కొడుకు ప్రశాంత్ తలపై గొడ్డలి కామతో కొట్టడంతో తీవ్ర గాయాలైన చంద్రయ్యను తూప్రాన్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు.కాగా ప్రభుత్వ వైద్యులు హైదరాబాద్ తరలిం చాలని కోరారు.కానీ చంద్రయ్య కుటుంబ సభ్యులు చంద్రయ్యను ఇంటి వద్దకు తీసుకొని వెళ్ళాక రాత్రి 11 గంటల సమయంలో చనిపోయాడు. ఈ విషయంపై చంద్రయ్య భార్య బొంతపల్లి నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సిఐ కృష్ణ,దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## మండలంలో ధరణి స్పెషల్ డ్రైవ్

* భూ సమస్యలపై మొత్తం 18 ౯ దరఖాస్తులు
* మూడు టీములుగా ఏర్పడి సమస్యలు పరిష్కరిస్తాం
* డిప్యూటీ తాసిల్దార్ కౌశిక రెడ్డి



**మనోహరాబాద్, మార్చ్ 01 ( ప్రజా జ్యోతి )** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాల మేరకు. శుక్రవారం, మనోహరాబాద్, రెవెన్యూ కార్యాలయంలో పాతవి కొత్తవి కలిపి భూ సమస్యల పై ధరణి స్పెషల్ డ్రైవ కు 189 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాసిల్దార్ కౌశిక రెడ్డి తెలిపారు. ధరణి స్పెషల్ డ్రైవ్ భూ సమస్యలు మోటేషన్ ఫౌతి పట్టా పాస్ బుక్కు లో పేర్లు తప్పుగా నమోదు కావడం భూమి ఉండి రికార్డు లేకపోవడం తదితర లాంటి సమస్యల పై మూడు టీం లో ఆయా గ్రామాలలో సమస్యలు పరిష్కరిస్తామని డిప్యూటీ తాసిల్దార్ కౌశిక రెడ్డి తెలిపారు. వీరితో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్, రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూడవ రోజు ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

* ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ



**మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ ,పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6587 గాను 6208 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 651 గాను 592 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 94 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న రామాయంపేట చేగుంట కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, పాపన్నపేట టేక్మాల్ అల్లాదుర్గ్ పెద్ద శంకరంపేట్ జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, జిల్లా లో ఉన్న కొల్చారం కౌడిపల్లీ నర్సాపూర్ పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారనీ అయన తెలిపారు.

## బిఆర్ఎస్కు బిబి పాటిల్ రాజీనామా

తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో బాజపా లో చేరిక



**జహీరాబాద్, మార్చ్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )** గత పది సంవత్సరాలుగా పార్లమెంట్ కు బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపిగా గెలుపొంది తన రాజకీయ జీవితం ప్రారంభించి అంచలంచెలుగా దేశ రాజకీయాల్లో తన కంటు ప్రత్యేక గుర్తింపు పొందిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ గురువారం బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేసిన పత్రాన్ని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కి తన రాజీనామాను సమర్పించి, కేంద్ర మంత్రులు, బాజపా ముఖ్య నాయకుల సమక్షంలో శుక్రవారం రాష్ట్ర బాజపా వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్ సమక్షంలో భాజపా లో చేరిక, అనంతరం బిబి పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాజపా ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న సీసీ రోడ్డు పనులు

దోమ,మార్చి 1 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఆటో స్టాండ్ నుండి పోచమ్మ కాలనీ (రైస్ మిల్లు) మైసమ్మ గుడి వరకూ మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.కాలనీ వాసీ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా



కాలంగా ఈ రోడ్డు గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులకు గురైనారు,గత ప్రభుత్వం లో ఎన్నోసార్లు రోడ్డు వేయమని నాయకులకు చెప్పిన పట్టించుకోలేదు,ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హయాంలో మా కాలనీ కి రోడ్డు పడటం చాలా సంతోషంగా ఉందని అన్నాడు.అదేవిధంగా రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, షబ్బీర్, గోపాల్,చంద్రకాంత్,రాఘవేంధర్ రెడ్డి,బ్యాగరి శ్రీను,ఇస్వయ్య,నరేష్ గ్రామస్తులు దాదాపురం శ్రీను,తిరుపతయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా బొంబాయి నాగేశ్వర్

పరిగి, మార్చి 01: (ప్రజా జ్యోతి)
పరిగి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ , కో ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ




తీర్మానంతో 6వ వార్డ్ కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ ను పరిగి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకునందకు బొంబాయి నాగేశ్వర్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్లకు, కోఆప్షన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను కాపీయింగ్ కు తావు లేకుండా కఠినంగా నిర్వహించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి01(ప్రజా జ్యోతి):
ఇంటర్మీడియట్ పరీక్షలను కాపీయింగ్ తావునీయకుండా కఠినంగా



నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో 318 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 13 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులు కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు కాపీయింగ్ పాల్పడకుండా సంబంధితులపై చర్యలు ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్ పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మంజూరైన సీసీ రోడ్డు పనులు మార్చి 15 లోపు పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి01(ప్రజా జ్యోతి): జిల్లాలో మంజూరైన సీసీ రోడ్లకు సంబంధించి నిర్మాణా పనులను పెండింగ్ ఉంచకుండా మార్చి 15 వరకు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం టెలి కాన్ఫరెన్సు ద్వారా అధికారులకు సి సి రోడ్ల నిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యత తో పూర్తి చేసి పురోగతి లోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరు



అయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ మార్చి 15 లోపు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిదులతో అంచనాలను రూపొందించుకొంటూ సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి 15 వరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. లేబర్ ను సమీకరించి పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు చేయాల్సిన పనుల కంటే ఎక్కువ మిషన్లు పెట్టి మీ కున్న లక్ష్యాలను పూర్తి చేసి పనులు ప్రోగ్రెస్ లోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా సి సి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాదిహామీ పతక పనులలో బాగంగా ఎఫ్ టి ఓ జనరేట్ చేస్తూ గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్ ను మోబి లైజే చేయాలనీ , గ్రామస్తులకు ఉపయోగ పడే పనులు చేయి%శీ%చాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ఉమేష్, శ్రీరాములు,డి ఇ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- 0–5 వయసు గల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 01(ప్రజా జ్యోతి): మార్చి 3 వ తేదీన 0- 5 వయస్సు గల తమ పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. మార్చి 3వ తేదీ ఆదివారం నాడు జాతీయ పోలియో దినోత్సవం (నేషనల్ ఇమునైజేషన్ డే) పురస్కరించుకొని జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 89,903 మంది 0- 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని, వీరందరికి జిల్లా పరిధిలో 566 పోలియో కేంద్రాల ద్వారా 1132 మంది సిబ్బందిని, 57 మంది రూట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 25 మొబైల్ టీములు పనిచేస్తాయని తెలియజేస్తూ, వీటితోపాటు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, జన సమూహాలు అధికంగా ఉండే ట్రాన్సిస్ట్ ప్రాంతాలను, హై



రిస్క్ ఏరియాలను గుర్తించడం జరిగిందని, 0 – 5 వయసు గల చిన్నారులు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యూన్యెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయడం జరుగుతుందని, 0–5 సంవత్సరాల వయసు గల తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని, వ్యాక్సిన్ నిలువ ఉన్న ప్రాంతాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉ ండేలా సంబధిత అధికారికి ఆదేశించారు. అంగన్ వాడి సెంటర్లలో ఉండే పిల్లల అందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం పై టాం టాం ద్వార ప్రజలందరికి తెలిసేలా చాటింపు వేయించాలని, పోలియో నివారణకు అధికారులు అందరు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వన్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. సుదీర్, డిపి ఓ, మున్సిపల్ కమిషనర్ , విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు పొరపాట్లకు తావియకుండా నిర్వహించాలి

- అపోహలు అవస్థవాలపై స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీంలు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 01(ప్రజా జ్యోతి):
జిల్లా లలో జరిగే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె




హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని , ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ లు బాధ్యత వహించాల్సి ఉ ంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు, అవాస్తవలపై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు .పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్ర డి జి పి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి




బందోబస్తు ఏర్పాటు చేయాలని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు కచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యాత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్ పి మురళీధర్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ రౌడీషీటర్స్ చెడు ప్రవర్తన మార్చుకోవాలి

- చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే పీడీ యాక్ట్ తో పాటు కఠిన చర్యలు

- హెచ్చరించిన వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 01(ప్రజా జ్యోతి):
రౌడీ షీటర్స్ అసాంఘిక, చట్టావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే



కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ పట్టణ సీఐ ఏ నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్స్ చెడు ప్రవర్తనను మార్చుకొని సత్ప్రవర్తన తో నడుచుకోవాలని అన్నారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసిన, కబ్జాలు, ఏదైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే తమ ప్రవర్తనను మార్చుకోకుండా చట్ట వ్యతిరేకమైన పనులకు చేస్తే వారిపైన పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రౌడీ షీటర్స్ నేరాల సంబంధిత కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్స్ ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు పిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని, రౌడీ షీటర్స్ కదలికలపైన పోలీస్ అధికారుల నిఘా ఉందనే విషయాన్నీ గుర్తించుకోవాలన్నారు. రాత్రి సమయం లో పెట్రో, బ్ల్యూ కోల్ట్స్ పోలీస్ అధికారుల ద్వారా రౌడీ షీటర్స్ నివసించే ప్రాంతాలలో నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి 01(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని భారతీయ జనతా పార్టీ నాయకులు,మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల్లో భారతదేశ జీడీపీ ఎనిమిది శాతానికి పెరిగిందన్నారు.ఇది రాత్రికి రాత్రి జరిగినది కాదన్నారు.దీని వెనుక కేంద్రం, మోడీ కృషి ఎంతో ఉందన్నారు.సంక్షేమ పథకాలంటే ప్రజలకు మంచి జరిగేలా ఉండాలన్నారు.కానీ ఉచితాలు,కులాల వారీగా ఇస్తామని మభ్య పెట్టేలా ఉండకూడదన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గతంతో పోలిస్తే నయమేనన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు అసెంబ్లీలో బూతులు వాడే వారని, ఈసారి అసెంబ్లీ కొంత హుందాగా నడిచిందని తెలిపారు.ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. కొత్త ప్రభుత్వం చేతిలో బీఆర్ఎస్ చిప్ప పెట్టి పోయిందన్నారు. రైతుబంధు, ఇతర పథకాలకు డబ్బులు లేవన్నారు.తెలంగాణలో బీజేపీ అధికారంలో లేకపోయినా తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందన్నారు.నలుగురు ఎంపీలు ఉ న్నప్పుడే ఇన్ని నిధులు ఇస్తే,ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే ఎన్ని నిధులు వస్తాయో ఆలోచించాలన్నారు.రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి నిధులు కేటాయించారని పేర్కొన్నారు.
కేసీఆర్ ఏడు లక్షల కోట్లు అప్పు చేసి వెళ్తే, ప్రజలు ఇబ్బందులు పడకూడదని కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. ఇన్ని అప్పులు ఉ న్నా పథకాలు కొనసాగు- తున్నాయంటే దానికి కారణం మోడీ అన్నారు. తెలంగాణలో 14,15 ఎంపీ సీట్లు గెలిపిస్తే తొమ్మిది లక్షల కోట్లు కాదు,25 లక్షల కోట్లు తీసుకొస్తామన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటే అని దుష్ప్రచారం చేస్తున్నారని, మేం కూడా కాంగ్రెస్ పై అలా చేయొచ్చున్నారు. కానీ అలా చేయమన్నారు.కాళేశ్వరం మొత్తాన్ని విడిచిపెట్టి మేడిగడ్డ ఒక్కదాన్ని మాత్రమే పట్టుకుంటున్నారని పేర్కొన్నారు.ఇది ఆవును వదిలిపెట్టి తోకను పట్టుకున్నట్లు ఉందన్నారు. రాజకీయం కోసం మేడిగడ్డ ఇష్యూను వాడుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ఇస్తానన్న సెలబ్రేషన్ సరిగ్గా అందజేయాలన్నారు.కృష్ణా,గోదావరి జలాలు రంగారెడ్డి జిల్లాకు అందలేదన్నారు. చేవెళ్లకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉన్న ఎంపీ అభివృద్ధిని ఏమాత్రం



పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో రోడ్లు ఏమాత్రం బాగాలేవన్నారు.ఈ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని,ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకుడు మరియు మాజీ చేవెళ్ల ఎంపీబీ కేఎస్ రత్నం, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేబీ ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కిరణ్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పరిగిబీ అజ్మీరా బాబీ, జాతీయ ఎస్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుబీ రాంరెడ్డి, సీనియర్ నాయకుడు, బీజేపీబీ బొక్కా నర్సింహారెడ్డి, భాజపా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా పలువురు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ సర్దార్ నగర్ బోడంపహాడ్ మన్మరి గ్రామలల్లో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

షాబాద్ (ప్రజాజ్యోతి 01.03.2024)
చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ సర్దార్ నగర్ బోడంపహాడ్ మన్మరి గ్రామలల్లో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో



గుడిపల్లి పెంటారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేవెళ్ల నియోజకవర్గం, పామేనా భార్గవ్ రామ్ డిసిసి జనరల్ సెక్రెటరీ షాబాద్ మండల్,సీనియర్ నాయకులు కేసారం మాజీ సర్పంచ్ మంగలి చెన్నయ్య, చల్ల సంతోష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం జనరల్ సెక్రటరీ,మేడి బావి బాలకృష్ణ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ముక్కు అశోక్ ఆస్పల్లి గూడ గూడెం, రవీందర్ రెడ్డి అంతారం మాజీ సర్పంచ్ బుచ్చయ్య, షాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని,సంకిపల్లిగూడెం ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, తిరుమలాపురం శ్రీరామ్ రెడ్డి, ఎట్లా ఎర్రవల్లి వేణుగోపాల్, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సెక్రటరీ శివకుమార్ గౌడ్ ,మన్మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బందయ్య, అడ్వకేట్ నర్సింలు, రామచంద్రయ్య, రాజలింగం,శంకరయ్య, కావాలి యాదయ్య కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ దురంధరుడు చిన్నారెడ్డి

షాద్ నగర్ మాజీ సి.ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని సన్మానించిన ప్రతాప్ రెడ్డి

కొత్తూరు మార్చి 01 (ప్రజా జ్యోతి)
పాలమూరు జిల్లాలో ఎంతో రాజకీయ అనుభవం కలిగి రాజకీయ దురంధరుడిగా పేరు సంపాదించి కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రతాప్ రెడ్డి చిన్నారెడ్డిని ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని బొకే అందజేశారు. ప్రణాళికా సంఘం ఉ పాధ్యక్షులుగా చిన్నారెడ్డిని నియమించడం పట్ల ప్రతాప్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సమస్యలను ప్రజావాణిలో చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు అవకాశం కల్పించారని, ప్రజావాణి ఇన్‌ఛార్జ్‌గా కుడా చిన్నారెడ్డి పై సీఎం గురుతర బాధ్యత ఉంచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు పూర్తి కాకముందే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని.. లోక్‌సభ ఎన్నికల కోడ్ రాకముందే మిగిలిన హామీలనూ అమలు చేస్తారని ప్రభుత్వాన్ని అభినందించారు.
"తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన నిరుద్యోగ యువతను కేసీఆర్ పట్టించుకోలేదని కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరుతో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందనీ గొర్రెలు, ఆవుల పంపిణీ కార్యక్రమాల్లో సైతం టీఆర్ఎస్ నాయకులు తమ



చేతివాటం ప్రదర్శించారన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా దక్కడంలేదనీ గతంలో ప్రతిపాదించి ఆచరణకు నోచుకోని ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని టీఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని కాళేశ్వరం సందర్శనకు వెళ్తున్నారనీ?గతంలో జరిగిన పనులకు సంబంధించి సుమారు రూ.40 వేల కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్వానంగా తయారు చేశారని. రూ.లక్ష బిల్లు చెల్లించాలంటే ఆలోచించే పరిస్థితి తలెత్తింది. ఉద్యోగ నియామకాల విషయంలోనూ భారాస ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేస్తాం" అని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## అమరులను స్మరించుకుందాం..!!

నందిగామ, మార్చి 01 (ప్రజాజ్యోతి):
అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాలూకా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి పెంటనోళ్ల రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ కోసం అసలు బాచిన మాదిగ అమరవీరులకు జోహార్లు అని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షులు నరసింహులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, చెన్నగళ్ల శ్రావణ్ కుమార్, కొంగరి లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### మారుమూల గ్రామాల్లో
## సీసీరోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి
ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 01:** మారుమూల గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాతుపల్లి మొట్లపల్లి కిష్టంపేట మిర్జంపేట తారుపల్లి గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో 5 లక్షల రూపాయలు చొప్పున సీసీ రోడ్ల పనులను ఆయన శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఎంపీడీవో రామ్మోహన చారి ఎంపీ ఓ గోవర్ధన్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం పోసాల సదానందం సంఘని నారాయణ మాజీ సర్పంచులు తుల మనోహర్రావు దాసరి నవలోక గోనే శ్యామ్ ఓరుగంటి కొమరయ్య గౌడ్ మాదాసి సతీష్ ఎంపీటీసీలు గుడెపు జనార్దన్ రెడ్డి, రావి సదానందం కాంగ్రెస్ పార్టీ ముట్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముల రామ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బొడ్డుపల్లి సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఓంకార్ యాదవ్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

## నేటి జమ్మికుంట ప్రజాహిత పాదయాత్ర విజయవంతం చేయండి
- ముఖ్య అతిథి ఎంపీ బండి సంజయ్
- కైలాసకోటి గణేష్ బిజెవైఎం జిల్లా అధికారి ప్రతినిధి




**జమ్మికుంట, మార్చి 1( ప్రజా జ్యోతి):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జమ్మికుంట పట్టణానికి ప్రజాహిత పాదయాత్రలో భాగంగా నేడు రానున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కైలాసకోటి గణేష్ బిజెవైఎం జిల్లా అధికారి ప్రతినిధి అన్నారు.. ఈ పాదయాత్రలో పాల్గొనే ఎంపీ బండి సంజయ్ కేంద్రంలో బీజేపి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలందరికీ తెలియజేస్తారని అన్నారు.రాబోయే పార్లమెంట్ స్థానానికి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ పోటీ చేయబోతున్నారని,దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధానీ కావాలని అందుకోసం తెలంగాణ నుండి అధిక సంఖ్యలో ఎంపీ స్థానాలను గెలిపించాలని అన్నారు. అనంతరం బిజెవైఎం జమ్మికుంట మండల పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బూరుగు పెల్లి రాము మాట్లాడుతూ ప్రజాహిత యాత్రలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవర్ది ప్రవీణ్, జార్క శ్రీనివాస్, దార కృష్ణ, బిజ్జిగిరి గణేష్, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్లు ప్రారంభం



**కథలాపూర్, మార్చి 1(ప్రజాజ్యోతి):** ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను ఆ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలని సదుద్దేశంతో వాటర్ ప్లాంట్ వితరణగా అందజేసినట్లు తెలిపారు. మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు తొలి ప్రాధాన్యం ఇచ్చి తమ సంస్థ ద్వారా ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాటశాల ప్రిన్సిపాల్ నరేష్, ఎస్.ఎం. సీ మాజీ చైర్మెన్ గంగారెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, వెంకటేశ్వరావు, సత్యం, నరేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అధికారికంగా శ్రీపాదరావు 87వ జయంతి



**మంథని,మార్చి 1(ప్రజా జ్యోతి)** నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 24న ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 2న దుద్దిల్ల శ్రీపాద రావు జన్మదిన పురస్కరించుకొని స్టేట్ ఫంక్షన్ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు శాసనసభ స్పీకర్ గా పనిచేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబి బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహాదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. ఆజాతశత్రువుగా పేరుందిన శ్రీపాదరావును "బుచ్చి పంతులు" అని పిలిచేవారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయ రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అరుదైన గుర్తింపునిచ్చినట్టు అయ్యింది.

## ఐపీఎస్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత
– డైరెక్టర్ సంజీవ్ కుమార్ – ఆకట్టుకున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్

**సుల్తానాబాద్,మార్చ్ 1 ( ప్రజా జ్యోతి ):** ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు సైతం రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, రన్నింగ్ డాడ్జుబాల్, స్కిప్పింగ్, మొదలైన క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు, వ్యాయామ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





### కేటీఆర్ దమ్ము ధైర్యం ఉంటే
## కరీంనగర్ నుండి ఎంపీగా పోటీచెయ్
- సీఎం పదవి ఎమ్మెల్యే ఒక్కటేనా కేటీఆర్ పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్



**జగిత్యాల టౌన్, మార్చి 1 (ప్రజాజ్యోతి):** జగిత్యాలలోని ఇందిరా భవన్ లో శుక్రవారం ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేసి మల్కాజిగిరి నుండి ఎంపీగా పోటీ చేయాలని కేటీఆర్ సవాలు చేయడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే సీఎం పదవి ఒక్కటేనా అని మాజీ మంత్రి కాంగ్రెసు సీనియర్ నేత కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేటీఆర్ పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. కేటీఆర్ సవాలు విసరడంపై నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం కరీంనగర్ పరిధిలో ఉంది దమ్ముంటే కరీంనగర్ లేదా నిజామాబాద్ నుండి ఎంపీగా పోటీ చేయాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు. వాస్తవాలు తెలుసుకో కేటీఆర్ మాట్లాడే తీరుతో బీఆర్ఎస్ గెలుస్తుందన్న ఒక్క మెదక్ ఎంపీ సీటుకూడ గెలిచే అవకాశం లేదన్నారు. రెండు టీఎంసీలు ఉపయోగించకుండ మరో అదనపు టీఎంసీ కోసం అనుమతులు లేకుండ చేపట్టడం నేరమని అన్నారు. తుమ్మడి హెట్టీ వద్ద 160 టీఎంసీల నీరు లభ్యత ఉందని నివేదిక ఉండగా తుమ్మడి హేట్టి నుండి కిందికి దించటానికి మరో నివేదిక సైతం ఇచ్చారని చెప్పారు. 148 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుందని ఒక్క లిఫ్ట్ తో ఎల్లంపల్లికి నీరు చేరేదని కేంద్ర జలవనరుల శాఖ నిపుణులు వేదిర శ్రీరామ్ నివేదిక ఇచ్చారని చెబుతూ మెడిగడ్డ పిల్లర్లు కుంగడం టెక్నికల్ లోపమని పేర్కొంటున్నారని తెలిపారు. ఇకనైనా జ్ఞానోదయం చేసుకోమ్మని కేటీఆర్ కు సూచించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే పెన్షన్ ఇళ్లు రావని బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారని ఆచరణకు సాధ్యం కాని హామీలు కాంగ్రెస్ నాయకులు ఇచ్చారని ప్రచారం చేశారని కానీ అవి అమలు చేసి చూపిస్తున్నామని అందులో ఉచిత బస్సు రవాణ నూరుశాతం విజయవంతం అయిందని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అడ బిడ్డలను గౌరవించడం హిందూ సంప్రదాయమని పేర్కొంటూ అడబిడ్డలను గౌరవించడం నేర్చుకోవాలని కేటీఆర్ కు సూచించారు. నేటి నుండి గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు చేస్తున్నమన్నారు. ప్రజాపాలనలో ధరకాస్తు చేసుకున్న వారందరికీ 200 యూనిట్ల మాఫీ వర్తిస్తుందని తెలిపారు. ప్రజాపాలనలో ధరకాస్తు చేసుకొని వారు తక్షణమే ధరకాస్తు చేసుకోవాలని జీవన్ రెడ్డి సూచించారు. దేశంలోనే 90 శాతం మంది లబ్ది పొందే గొప్ప సంక్షేమ కార్యక్రమం రేషన్ కార్డు లేని వారందరికి రెండు నెలల్లో రేషన్ కార్డు జారీ చేస్తామని తెలిపారు. గ్యాస్ కంపెనీలకు ముందే డిపాజిట్ చేస్తున్నామని చెబుతూ సిలిండర్ ధర ఎంత ఉన్నప్పటికీ 500 సిలిండర్ అందుతుందని నేటితో మూడు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలపై వారం రోజుల్లో నిబంధనలు అమలుపై ప్రభుత్వం ప్రకటన చేస్తోందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేస్తామన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో విద్యుత్ వినియోగం కన్నా ప్రజలు ఈ ఏడాది అధికంగా వినియోగించారని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇకనైనా కేటీఆర్ స్థాయికి తగిన విధంగా మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు. అనంతరం పోచంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 7 రోజుల్లో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి
– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం అందించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి

– పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై

సంబంధిత తహసిల్దార్‌లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , మార్చి -01:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించి పెండింగ్ జీరో చేయాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారించి డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తుల డిస్పోజల్ పై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెండింగ్ ధరణి దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని, దీని కోసం మండలంలో రెవెన్యూ అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుందని , టీఎం 4,10,14,32 మొదలగు మాడ్యుల్స్ లలో ఉన్న సక్సెషన్, జిపిఏ/ఎస్.పీ.ఏ, భూ రికార్డుల అంశాలలో ఫిర్యాదులు, ఖాతా మేర్జింగ్ సంబంధిత దరఖాస్తులు తహసిల్దార్ స్థాయిలోరికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి సిబ్బంది అందించిన నివేదికల ప్రకారం తహసిల్దార్ సదరు దరఖాస్తులను ఆమోదం లేదా తిరస్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు తగిన కారణాలు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. టీఎం 7,16,20,22,26,33 మాడ్యుల్స్ లో ఉన్న నాలా (పాస్ బుక్ లేకుండా), భూ సేకరణ ఫిర్యాదులు, ఎన్.ఆర్.ఐ పోర్టల్, సంస్థల పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసులు, మిస్సింగ్ సర్వే నెంబర్, విస్తీర్ణ సవరింపు (5 లక్షల విలువ వరకు) మొదలగు దరఖాస్తులను తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సిఫార్సులతో రెవెన్యూ డివిజన్ అధికారికి పంపాలని, సదరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆ దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తులపై కారణాలను తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కె %డ% ఎల్ ఫారం, టిఎం 3,4,15,23,24, 31, 33 మాడ్యుల్స్ లో ఉన్న మ్యూటేషన్,అసైన్ భూముల సక్సేషన్ (పిపిబి లేకుండా), ప్రొహిబిటెడ్ జాబితా ఆస్తుల సమస్యలు, పట్టా పాస్ పుస్తకం సెమీ అర్బన్ ల్యాండ్ పట్టా పాస్ పుస్తకం కోర్టు కేసులు, నాలా కన్వర్షేషన్, పట్టా పాస్ పుస్తకంలో సవరింపులు మొదలగు దరఖాస్తులపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, కె%ఢ%ఎల్ ఫారం దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, మిగిలిన మాడ్యూల్స్ దరఖాస్తులను తహసిల్దారులు క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక అందించాలని, వాటి ఆధారంగా కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి మండలంలో తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందానికి కేటాయించిన పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి 7 రోజుల్లో డిస్పోజ్ చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లే ముందు దరఖాస్తుదారులకు అవసరమైన డాక్యుమెంట్లతో సిద్ధంగా ఉండాలని సమాచారం అందించాలని అన్నారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల డిస్పోజల్ పురోగతి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్‌లు, సంభందిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఎక్సైజ్ సీఐ, ఎస్సైలకు ఘన సన్మానం



**జమ్మికుంట,మార్చి1 ( ప్రజా జ్యోతి):** సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట పట్టణానికి నూతనంగా వచ్చినటువంటి ఎక్సైజ్ సీఐ మాధవిలత,ఎస్సై సౌమ్యలను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ మూడు మండలాల పరిధిలో ఉన్న గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు..గీత కార్మికులకు ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు పై అధికారులతో మాట్లాడి ప్రమాద బారిన పడిన కార్మికునికి న్యాయం చేసేలా కృషి చేస్తామని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ,ఎస్సై తెలిపారు..ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగొని బుచ్చయ్య గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి నర్సయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల కొమురయ్య గౌడ్,యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి వీరస్వామి గౌడ్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్,వీణవంక మండల అధ్యక్షుడు దొమ్మటి రాజమౌళి గౌడ్,సొసైటీ సభ్యులు,గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు..

## వరిపంట పరిశీలన



**కొడిమ్యాల,మార్చి01,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో వరి పంటను మండల వ్యవసాయ అధికారి జ్యోతి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు.వరిలో మొగిపురుగు,అగ్గితెగులు గుర్తించడం జరిగిందని,పిలక దశలో నివారణ చేయకపోతే కోత సమయంలో తెల్ల కంకులు,మెడ విరుపు వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓమంజుల, రైతులు పాల్గొన్నారు.

### ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా
## పి నరహరి ఐఎఎస్ జన్మదిన వేడుకలు



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 01 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పట్టణంలోని ఐక్యూ మైండ్స్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులు, యాజమాన్యం అందరూ కలిసి మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గా విధులు నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తెలంగాణ ముద్దుబిడ్డ పరికిపండ్ల నరహరి ఐఎఎస్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం కేకులు కట్ చేసి పుట్టిన రోజు వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఐక్యూమైండ్స్ సీఈవోఎండి యాసీన్ మాట్లాడుతూ పి. నరహరి ఐ ఎ ఎస్ సాధారణ దిగువ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చినప్పడికి ఎన్నో కష్టాలను దాటుకుని సివిల్స్ సర్వీసెస్ ర్యాంక్ సాధించారని,ఉత్తమ అధికారిగా జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డ్స్ సాధించి తెలంగాణ ఖ్యాతిని రెట్టింపు చేసారన్నారు.,దూరదృష్టితో ఎన్నో గొప్ప గొప్ప పథకాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని, కవిగా రచయిత గా ,డైనమిక్ బ్యూరోక్రట్ గా యువత అందరికి స్ఫూర్తి గా , మార్గదర్శిగా నిలిచారు అని , తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో సేవ కార్యక్రమాలు, యువత కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, తన తండ్రి జ్ఞాపకార్థం ఆలయ ఫౌండేషన్ పేరుతో ఉచిత కంటి హాస్పిటల్ ప్రారంభించారని, ఉత్తమ అధికారిగా దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రశంశలు,పురస్కారాలు అందుకున్నారన్నారు. అందుకే వారి స్ఫూర్తితో పుట్టినరోజు సందర్భంగా జిల్లాల్లోని 500 మంది యువతకు ఉచితంగా కంప్యూటర్ నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ మెనేజింగ్ డైరెక్టర్ బిస్మిల్లా, అధ్యాపకులు మనోహర్, రఘు, ఉమ, మహేశ్వరీ, కేశవరావ్, రాజేందర్, శ్యామల, వెంకటేశ్వర్లు, అఖిల,రమ్య పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం పట్టణ
## అధ్యక్షుడుగా సుద్దాల హరిశంకర్





**హుజూరాబాద్/ ప్రజాజ్యోతి :** హుజూరాబాద్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు సమావేశమై పట్టణ, మండల, యువజన నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ఎన్నికల అధికారులు భూపతి కుమారస్వామి, అకినపల్లి అనిల్ కుమార్లు తెలిపారు. పట్టణ అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్, మండల అధ్యక్షునిగా వెలగందుల విరూపాక్ష లింగం (విక్కీ), యువజన సంఘం అధ్యక్షునిగా కోడిత్యాల నాగరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీల అధ్యక్షులు మాట్లాడుతూ...తమ ఏకగ్రీవ ఎన్నికకు కృషి చేసిన సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీల అధ్యక్షుల నియామకం పట్ల సంఘం నాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు. పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన సుద్దాల హరిశంకర్ను మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ లు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఒకేసారి 4 కొలువులు

-ఎలాంటి కోచింగ్ లేకుండానే సాధ్యం
-భవానీకి అభినందనల వెల్లువ

ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెలలు, సంవత్సరాల కొద్దీ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటేనే ప్రభుత్వ ఉద్యోగాలు రావడం అరుదు. కానీ ఇల్లందు




పట్టణంలోని 9వ వార్డుకు చెందిన వీరయోధుల భవాని మాత్రం ఎలాంటి కోచింగ్ లేకుండానే ఒకేసారి 4 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించింది. భవాని మహబూబాబాద్ సమీపంలోని సీరోలు కామేపల్లి గ్రామంలో జన్మించింది. 1 నుండి 10వ తరగతి వరకు ఆమె స్వగ్రామంలోనే విద్యను అభ్యసించింది. ఇంటర్, డిగ్రీ ని మహబూబాబాద్ లో, కాకతీయ యూనివర్సిటీలో పీజీని పూర్తి చేసింది. గురుకులంలో పిజిటి, టిజిటి బయో సైన్స్, టిజిటి సైన్స్ లతో జూనియర్ లెక్చరర్ కొలువులను సాధించింది. ఇటు తల్లిగా, అటు ఉపాధ్యాయురాలిగా ఇరువురికి సమన్యాయం చేసింది. 2012 నుండి ఎలాంటి కోచింగ్ లేకుండా ఆమె స్వతహాగా పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ కొలువులు సాధించింది. ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన భవానిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. భవానీని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి..

జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 01, ప్రజాజ్యోతి :

వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



మంచినీరు సరఫరా, మున్సిపాలిటీలు పంచాయతీల పరిధిలోని గ్రామ ప్రజలకు నీటి కొరకు రాకుండా ముందస్తు ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వేసవిలో జిల్లాలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు మోటార్ రిపేర్లు, హ్యాండ్ పంప్ రిపేర్ చేయించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీలలో నీటి పరిశుభ్రత, నీటి సరఫరాపై సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు రోజువారి సమీక్ష జరుపుకోవాలని అన్నారు. రాబోయే ఎండలో కాలం తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉన్నందున భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టనున్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో తీవ్ర నీటి ఎద్దడి వున్న గ్రామాలను గుర్తించి వాటి నివారణకు యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేయాలన్నారు. నీటి ఎద్దడి గల ప్రాంతాలలో అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన వినియోగించుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో గల మంచినీటి ట్యాంకులను ప్రతినెలా 1,11,21 తేదీలలో విధిగా శుభ్రం చేయాలన్నారు. పారిశుధ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశుభ్రంగా ఉంచాలని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి శుక్రవారం డ్రై డేగా పరిశుద్ధతపై దృష్టి సారించి మున్సిపాలిటీలు మరియు గ్రామాలు శుభపరచుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం జిల్లాలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి విద్యాచందన, జెడ్పిసిఓ ప్రసూన రాణి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపిన ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్

**మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**
**భర్తీలో విధానం 70:30 అమలుచేయాలి**
**యంగల అమరయ్య**

బోనకల్,మార్చి 24, ప్రజా జ్యోతి:

ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం వేలాదిమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్న కల, ఉద్యోగాల కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన తెలంగాణ నిరుద్యోగుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం



మంచి పరిణామం అని తెలంగాణ నిరుద్యోగుల దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ సభ్యులు యంగల అమరయ్య అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న మాట ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చెయడం నిరుద్యోగులకు ఊరట నిచ్చిందన్నారు, ప్రభుత్వం గుర్తించిన 25వేల ఉద్యోగాల ఖాళీల భర్తీలో మొదటి విడతగా ఈ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపిందని,2002 తర్వాత ఖమ్మం జిల్లాలో జీవో నెంబర్ 3 ఆదివాసీ చట్టం ద్వారా విద్య ఉపాధి అవకాశాల్లోని వాటా కోల్పోయి అనేకమంది డిగ్రీలు, పీజీలు చేసి వయోపరిమితి పెరగడం ద్వారా ఉన్నత విద్యావంతులు సైతం ఉద్యోగ అవకాశాలు లేక కుటుంబ పోషణలో చిన్నాచితక ప్రవేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధిలో భద్రత లేక నిరాశ నిస్పృహతో బ్రతుకుతున్న తరుణములో కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు వస్తాయని వేయికళ్లతో ఎదురుచూసిన నిరుద్యోగులకు గత ప్రభుత్వం నిరాశ పరిచిందని, గ్రూప్ 1 లాంటి ఉన్నత గ్రేడ్ పోస్టులు నిర్వహణలో వైఫల్యం చెందిందని,ఎన్నో ఏళ్లుగా మిగిలి ఉన్న బ్యాక్ లాగ్ పోస్టు సైతం భర్తీ చేయలేదని , కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో చొరవ తీసుకోవడం ద్వారా నిరుద్యోగులకు మనో ధైర్యాన్ని నింపిందని,నూతనంగా నోటిఫికేషన్లు విడుదల చేయడమే కాకుండా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీలో కూడా చొరవ చూపాలని ఆయన అన్నారు, ఉద్యోగాల భర్తీలో 70%:30% విధానాన్ని అమలు పరచాలని,70% పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానం ద్వారా భర్తీ చేసి 30% ఉద్యోగాలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

200 యూనిట్ లోపు ప్రజలకు ఉచిత విద్యుత్.. రూ 500కే గ్యాస్ సిలిండర్.
మండలంలో పలు గ్రామాల్లో లింకు రహదారులకు బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన భట్టి.

ముదిగొండ మార్చి 01(ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రజలకు 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని సితారాంపురం,కట్టకూరు,మేడేపల్లి గోకినేపల్లి గ్రామాల్లో పర్యటించి లింకు రహదారుల తారా రోడ్డు నిర్మాణానికి రూ 11.25 కోట్లతో శుక్రవారం ఆయన లాంచనీయంగా శంకుస్థాపన చేశారు. అనంతరం సితారాంపురం,గోకినేపల్లి గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతామని,రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమన్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు మంచి పాలన అందించి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా పాలన ఉంటదన్నారు. శంఖుస్థాపన చేసిన వెంటనే రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్లను నాణ్యతపరంగా రాజిపడే ప్రసక్తే లేదన్నారు గ్రామస్థులు పనుల పరిశీలనతోపాటు,అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల,అమలుకు మాట ఇచ్చినట్లు,ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని టిఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ.10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే ప్రజలకు చెప్తామని భట్టి చెప్పారు. రూ 500లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం,గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టేమన్నారు. అంగన్వాడీ ఆయా,ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు సక్రమంగా అందటం లేదని,ఇకనుండి ప్రతినెలా వేతనం అందిస్తామని ఆయన అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా, వడ్డీ లేని రుణాలు లేవని,ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు చేపడుతామన్నారు. వడ్డీ లేని రుణాలతో,మహిళలు



ఆర్థికంగా బలపడతారని, దీంతో కుటుంబం,గ్రామం,రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు,ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా,ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి,ఉత్తర్వులు ఇచ్చి,ఉద్యోగం పొందిన కుటుంబసభ్యుల సమక్షంలో సంతోషంగా నియామకాల పత్రాలు అందజేసినట్లు ఆయన చెప్పారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సామాన్య ప్రజలకు,ఏవిధంగా మేలు జరిగేలా,వారి సమస్యలకు సమాధానం మార్గం చూపించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. దుబారా ఖర్చు తగ్గించి,ప్రజలకు ఏది అవసరమో వాటిని చేపడతామని ఆయన తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి,ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా,రాష్ట్రంలో 119 నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధుల లేమితో,అర్థాంతరంగా ఆగిన పనులను సమీక్ష చేసి,వాటన్నిటినీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులకు నిధుల మంజూరు జరుగుతున్నట్లు తెలిపారు. ఖమ్మం మున్నేరు కరకట్టకు రూ 600 కోట్లు,సితారామ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ 70 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఈకార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు. మాజి ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,పిఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్బి ఎస్ఈ శ్యామ్ ప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ,జిల్లా పంచాయతీ అధికారి



హరికిషన్,కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అద్యక్షులు కందిమల్ల వీరబాబు,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఖమ్మం రూరల్ ఏసిపి బి తిరుపతిరెడ్డి మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత,వాణిశ్రీ,పిఆర్ ఇఇ వెంకటరెడ్డి,ఎంపిపి సామినేని హరిప్రసాద్, ఎంపిడిఓ శ్రీధర్ స్వామి,తహశీల్దార్ ఎర్రపాటి రామారావు,జెడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, వల్లభి,పెద్దమండవ ఎంపిటిసి సభ్యులు బిచ్చాల బిక్షం,కుక్కల వెంగళరావు,నాయకులు మల్లెల అజయ్,సిహెచ్ ఎల్లయ్య,మహమ్మద్ అజ్గర్ చిన్నప%శీ%గు శివ,రజనీకాంత్,రాయబారపు శంకర్, ముత్తారం గ్రామ మాజి సర్పంచ్ తాళ్ల నాగయ్య, వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు,పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే భాధ్యత మనదే...

పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వద్దు.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
పారిశుద్ధ్య సిబ్బందిని హెచ్చరించిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం క్రైమ్, మార్చి 01, ప్రజాజ్యోతి :

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత శానిటరీ వర్కర్లదే అని, వార్డుల్లోని ప్రజలందరూ సహకరిస్తున్నప్పుడూ పనిచేయకుండా విధుల్లో నిరక్ష్యం వహించడం సరికాదని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ప్రజల నుంచి, మున్సిపల్ కౌన్సిలర్ల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం పట్టణంలోని ప్రగతిమైదాన్లో చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి స్వచ్ఛ ఆటోడ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆటోల పనితీరు ఏ విధంగా ఉంది. రిపేర్ చేయించాల్సిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ప్రతీ వాహనం వార్డులలో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నాదా? లేదా? ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని 36వార్డులకు 42 స్వచ్ఛ ఆటోలను కేటాయించినప్పటికీ ఎక్కడపడితే అక్కడ పారిశుద్ధ్య పనుల్లో లోపం కనిపించడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతీ వాహన డ్రైవర్ ఉదయం 5 గంటలకే పనులను ప్రారంభించాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం వెనుకాడబోమని స్పష్టం చేశారు.. గతంలో క్లీన్ కొత్తగూడెంగా అవార్డులు తీసుకున్న ఈ పట్టణం ప్రస్తుతం దుర్గంధంగా మారిందని ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇది ఎంత వరకు సమంజసమని సిబ్బందిని ప్రశ్నించారు. ఇకపై పనులు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతీ గల్లీ, ప్రధాన రోడ్లన్నీ శుభ్రంగా ఉంచాలని శానిటరీ ఇన్స్పెక్టర్లుకు, జవాన్లను ఆదేశించారు. వారంరోజుల్లోగా పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్లు, ఆటోడ్రైవర్ల పనితీరులో మార్పుల చాలని, లేనిపక్షంలో, విధుల పట్ల



అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం ప్రగతిమైదానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, తలుగు అనిల్, మున్సిపల్ డీఈ రవికుమార్, ఏఈ రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆశోక్ చౌహాన్, వీరభద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 2.35 లక్షల బొగ్గు ఉత్పత్తి రవాణా జరపాలి

ఈ మాసాంతానికి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 700 లక్షల టన్నులను అధిగమించాలి
అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సంస్థ చైర్మన్ సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 01, 2024

ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి నెల అయిన మార్చిలో రోజుకు కనీసం 235 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని ,తద్వారా ఈ మాసాంతానికి 700 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ చైర్మన్ అభినందనలు తెలియజేస్తూ ఇతర ఏరియాలు కూడా తమ వంతు కృషి చేసి వార్షిక లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.

గత యేడాదికన్నా భేష్...

గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే సింగరేణి సంస్థ




మరియు ఎం డి శ్రీ ఎన్. బలరాం కోరారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన సంస్థ డైరెక్టర్లు,అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్ష ను నిర్వహించారు. కరోనా కారణంగా గత మూడేళ్లుగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న ఈ సమీక్ష సమావేశాలను, ఈసారి కొత్త చైర్మన్ ఆధ్వర్యం లో ఏరియా జీఎం లను హైదరాబాద్ కు పిలిపించి ప్రత్యక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ప్రతి ఏరియా జనరల్ మేనేజర్ తో సునిశిత సమీక్షను నిర్వహించారు. ఆ ఏరియాలో లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులను డైరెక్టర్ల సమక్షంలో చర్చించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని , రవాణాను సాధించడానికి ప్రతి ఏరియా జీఎం తన కింది అధికారుల తోను,ఓవర్ బర్డెన్ యజమానులతో సమీక్షిస్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంవత్సరంలోఇది చివరి నెల అయినందువల్ల ప్రతిరోజు ప్రతి షిఫ్ట్ ఎంతో విలువైందని ఆయన పేర్కొన్నారు. తాను, సంస్థ డైరెక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉంటామని , బొగ్గు ఉత్పత్తి రవాణాకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు,అవాంతరాలు లేకుండా సాఫీగా సాగేలా చూడాలని కోరారు. మొత్తం 12 ఏరియాల్లో మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు ,బెల్లంపల్లి ఏరియాలు లక్ష్యాలు అధిగమించి ముందుకు పోవడంపై ఆయన చాలా మెరుగైనవృద్ధిని కనపరిచిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయానికి 601 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 4.3 శాతం వృద్ధితో ఫిబ్రవరి చివరి నాటికి 627 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామని, అలాగే గత ఆర్థిక సంవత్సరం 600 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపగా ఈ ఆర్థిక సంవత్సరంలో 5 శాతం వృద్ధితో ఇప్పటివరకు 631 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపామన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి 371 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి 2.7% వృద్ధితో 381 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి .వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్) జే .ఆల్విన్ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎం సురేష్ జనరల్ మేనేజర్ (సి పి పి) జె. సురేష్, జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్ ) జేవియర్ గణపతి, జనరల్ మేనేజర్, ( మార్కెటింగ్) దేవేందర్, జనరల్ మేనేజర్ (పి పి) సాయిబాబా, జనరల్ మేనేజర్ (ఓసి మైన్స్) డివిఎస్ సూర్యనారాయణ రాజు, జనరల్ మేనేజర్ (సిహెచ్ పి స్) సిహెచ్ నవీన్ కుమార్ ఇంకా కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ద్వారా ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్ బిజిలీ యోజన

తిరుమలాయపాలెం మార్చి, 1 ప్రజా జ్యోతి :

ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని ఖమ్మం నార్త్ సబ్ డివిజన్ తపాలా శాఖ అధికారి యర్ర కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీముతో దేశవ్యాప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40 శాతం సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా సౌరవిద్యుత్తు అందించడమే ఈ పథక ఉద్దేశమన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చుతారన్నారు. దీంతో సౌర



విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.75 వేల కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని, తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈ పథకంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమయింది అన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు, చర వాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరా లను ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. పథకానికి అత్యధిక సంఖ్యలోనమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం ప్రతినిధి మార్చి 1 ప్రజా జ్యోతి.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన రైతుల ధర్నా గురించి తెలుసుకొని సచివాలయంలో మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించి అధికారుల తీరుపట్ల అసహనాన్ని వ్యక్తం చేసారు. ఈ



సందర్భంగా మంత్రి, ఖమ్మం మిర్చి మార్కెట్ లో జరిగిన ధర్నా గురించి ఆరా తీసారు. దీనికి మార్కెటింగ్ డైరెక్టర్, సుమారు 50 వేల బస్తాలు శుక్రవారం ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగిందని తెలిపారు. వాటిలో 4 నుంచి 5 శాతం రైతులు తెచ్చిన పంటకి, తేమ, నాణ్యతా ప్రమాణాలు తక్కువ ఉన్న మిర్చికి ధర తక్కువ రావడంతో కొంతమంది రైతులు ఆందోళన చెంది ధర్నా చేయడం జరిగిందని మంత్రికి విన్నవించారు. మార్కెటింగ్ అధికారులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో రైతులతో ధర విషయం గురించి చర్చించి, మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించడం జరిగిందని తెలియజేసారు. దీనికి మంత్రివర్యులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు మార్కెట్లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అలాగే రైతులకు తగు అవగాహన కల్పించాలని, రైతులకు కావలసిన వసతులు కల్పించాలని, రైతులు తెచ్చే పంటలకు సరైన గిట్టుబాటు ధర వచ్చేటట్లు చూడాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన ధర్నాతో, ఇటువంటి సంఘటనల వల్ల మార్కెట్లలో గందరగోళ వాతావరణం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసుకుంటూ ఎక్కువ మోతాదులో వచ్చే రైతుల పంటలను అంచనా వేసుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికి సంబంధించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ జీ లక్ష్మీబాయి ని మంత్రి ఆదేశించారు.

## కౌంటింగ్ కేంద్రం ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్

మహబూబ్ నగర్ మార్చి 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్ సంబందించి పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ను జిల్లా



కలెక్టర్ జి. రవి నాయక్ శుక్రవారం సందర్శించారు. కౌంటింగ్ కు సంబందించిన కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూం మ్యాప్ లు రూపొందించాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం లో చేయవల్సిన ఏర్పాట్ల పై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు ఎస్.పి.రాములు,అర్.డి. ఓ నవీన్, అర్బన్ తహశీల్దార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ఉన్నారు

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

– నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

మహబూబ్ నగర్ మార్చి 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నెహ్రూ యువ కేంద్ర దేవరకద్ర బ్లాక్ ఇంచార్జీ జి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా యువజన



అధికారి కోటా నాయక్ ఆదేశాల మేరకు లక్ష్మీపల్లి లో ఇటీవల నిర్వహించిన బ్లాక్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం జ్ఞాపికలను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి నెహ్రూ యువకేంద్ర ఇంచార్జి బాలకృష్ణ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా విధిగా తమకు ఆసక్తి కలిగిన క్రీడలను అడడం అలవర్చుకోవాలని కోరారు. ఆటల ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని మనం చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ , ఎస్ కల్పన, విద్యా వాలింటర్ వెంకట్రా ములు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమర వీరులను స్మరించుకుందాం

మిడ్జిల్ మార్చి 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యమ నివాళులు అర్పించడం



జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమర వీరుల ఆశయాలను సాధిస్తూ ముందుకు సాగుతామని, మీ త్యాగ ఫలితమే అతి త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తుది ఫలతం అందుతుందని ఆశిస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో ఏమెస్పి ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య మాదిగ, ఎం ఆర్ పీ ఎస్ మిడ్జిల్ మండల అధ్యక్షులు పడిగళ్ళ సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు బరిగేల బాలయ్య మాదిగ, గణేష్ మాదిగ,కృష్ణ, శేఖర్, పరుశురాం, లాలయ్య, మహేష్, సురేష్, చింటూ, రాము, శేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అనుమతులు రద్దు చేయాలి

మిడ్జిల్ మార్చి 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం ఇచ్చిన



ఇసుక అనుమతులు వెంటనే రద్దు చేయాలని శుక్ర వారం బారసా నాయకులు స్థానిక తహసీల్దార్ ను కలిసి అక్రమ ఇసుకను నిలిపివేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతుల పేరుతో చెల్లుబాటు కానీ వేబిల్లులతో ఎలాంటి పర్యవేక్షణ లేకుండా ఒక వేబిల్లుతో ఒక ట్రిప్పర్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక వేబిల్లుతో దాదాపు 5 నుండి 6 ట్రిప్పులు తరలిస్తున్నారని అందులో టిప్పర్ లోడింగ్ సమయం పొందుపరచకుండా ఇష్టానుసారంగ తరలిస్తూన్నారన్నారు. అంతేకాకుండా అనుమతుల్లో ఒక టిప్పర్ లోడుకు ఎంత అనుమతి తీసుకున్న విషయం బయట పెట్టక అందుకు బదులుగా దాదాపు 27 నుంచి 30 టన్నులు ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ అదయానికి గండి కొడుతున్నారు. అనుమతులు ఇచ్చిన దగ్గర కాకుండా బయటకు అమ్ముతున్నారని వారు ఆరోపించారు. ఇసుక తరలింపు లో అక్రమాలకు పాల్పడుతున్న వారి అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు చెన్నారం బాలు, నాయకులు జగన్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, మంద భీమ్ రాజ్, సురేష్ కుమార్, జగన్ గౌడ్, రాములు, రామ్ చరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# కార్డే కీలకం!!

**మొదటిపేజీ తరువాయి..**
కార్డులేని నిరుపేదల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే తాము ప్రకటించిన ఆరు గ్యారంటీలు, ఇతర సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి మాత్రమే అందజేయాలనే లక్ష్యంతో ఉన్నట్టు ప్రకటిస్తున్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు.. అందుకోసమే పథకాలకు రేషన్ కార్డులతో లింక్ చేశామని వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయితే పథకాల కోసం ఇప్పటి వరకు దరఖాస్తులు సమర్పించని వారు అధైర్యపడాల్సిన అవసరం లేదని దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. మరోవైపు రేషన్ కార్డులు లేనివారి కీ త్వరలోనే రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో ఓ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు వివరించారు.

**–ప్రజాపాలనలో 20 లక్షల దరఖాస్తులు..!**
ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో అర్హులను గుర్తించేలా... రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో ప్రజలందరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.25 కోట్ల దరఖాస్తులు రాగా,వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 20లక్షల వరకు ఉండడం గమనార్హం. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 90లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 2.8 కోట్ల మందికిపైగా లబ్ది పొందుతున్నారు. అయితే ఇంకా 20 లక్షల మంది కొత్త రేషన్ కార్డులకోసం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్నారు. మరోవైపు జూన్ 1, 2014 నుంచి డిసెంబర్ 12, 2023వరకు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల దరఖాస్తులు నల్లగొండ జిల్లాలో 34,148 పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా గత పదేండ్లలో 8లక్షల 82వేల132 పైగా రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.వీరందరూ కొత్త కార్డుల కోసం మరోసారి ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకు న్నారు. కాగా రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే స్థానిక మీసేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకో వాలని సూచించింది. ఊహించిన దానికంటే ఎక్కువ మంది కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేయడం, సంఖ్య కూడా పెద్దదిగా ఉండటంతో పాత పద్ధతిలోనే స్థానిక మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇలా అయితేనే అసలైన అర్హులను గుర్తించవచ్చని భావిస్తోంది.

**–కొత్త రేషన్ కార్డులకు ప్రత్యేక సాఫ్ట్ వేర్..?**
కొత్త రేషన్ కార్డులు దరఖాస్తుల కోసం నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ ద్వారా ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను కూడా ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేసి అర్హులైన వారికి వాటికి అందజేయాలని భావిస్తోంది. కొత్త రేషన్ కార్డుతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేర్లు చేర్పించాలన్నా, ఏమైనా మార్పులు చేసుకోవాలన్నా మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. కాగా అర్హులైన లబ్దిదారులను గుర్తించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ నేటితో ముగియనుంది. ఈ మేరకు ఇప్పటికే 95శాతానికిపైగా రేషన్ కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

## ప్రజలకు సాగునీరు ఇవ్వాలని ధృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం...

-ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.



పరిగి, మార్చి 01: (ప్రజా జ్యోతి)
పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వారి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కేపి లక్ష్మి దేవిపల్లీ ప్రాంతాన్ని సందర్శనకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెళ్లనున్నటు తెలిపారు. ఆ ప్రాంతం లో ఇప్పటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్ర ద్వారా గతం లో ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి మీటింగ్ పెట్టారు అని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణ కు గుండెకాయ లాంటిదని, ఆ జిల్లాకు సాగునీరు ఇవ్వకుండ బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిందిని అన్నారు. మేడిగడ్డ లో వేలాది కోట్లు దోచుకున్నారని, అందుకే ఈ నేడు అది కుంగిపోతుందని అన్నారు. ఉద్యోగులకు జీతాలు మొదటి తేదిన ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, 7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తిసినట్టు చేసిన బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ హామీల మేరకు ఒక్కోటిగా అమలు చేస్తున్నట్లు, అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 సిలిండర్ ధర అమలు చేస్తున్నామని తెలిపారు. కేపి లక్ష్మి దేవి పల్లీ ప్రాజెక్ట్ స్థలం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు పరిశీలనకు వెళ్తున్నారని, అదే క్రమంలో వికారాబాద్ జిల్లా తరపున మేము కూడా వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వం సాగునీరు ప్రజలకు ఇవ్వాలని ధృఢ సంకల్పంగా ఉందని తెలిపారు. తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ లో నీళ్ళు నిధులు నియామకాల పేరిట సాదించుకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆశలు అడియాశలు చేసిందిని అన్నారు. కేసిఆర్ ను మహబూబ్ నగర్ ఎంపీ గా గెలిపిస్తే సాగునీరు తెస్తానని చెప్పి తదనంతర ముఖ్యమంత్రి అయ్యి ఒక్క ఏకరానికి కూడా నీళ్ళు ఇవ్వని ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కచ్చితంగా సాగునీరు జిల్లాకు తెస్తామని తెలిపారు. అనంతరం జెడ్పీ ఛైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా వికారాబాద్ జిల్లాకి సాగునీరు రాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కచ్చితంగా సాగునీరు తెస్తాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలురైతులకు చేయూత



**మొదటిపేజీ తరువాయి..**
క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కుల, మత వివక్షను పూర్తిగా తొలగించాలన్నదే వీటి ఉద్దేశమని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నామని అన్నారు. పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అందరి సూచనలు , సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని యోచిస్తున్నామని వివరించారు. రైతు భరోసా అనేది పెట్టుబడి సాయమని.. భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని అన్నారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సహాయం చేయొచ్చని వివరించారు.

## బెంగళూరులో భారీ పేలుడు

మొదటిపేజీ తరువాయి..
అనుమానిస్తున్నారు. రెస్టారెంట్‌లోని ఓ బ్యాగ్‌లో ఉంచిన వస్తువుకు పేలుడు స్వభావం ఉందని, అది పేలిపోయి ఉంటుందని భావిస్తున్నారు. సమచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది స్పాట్ కు చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తు న్నారు. మరోవైపు.. నగరంలోని 44 ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు ఇ-మెయిల్ లో పేర్కొన్నారు. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బస్వేష్‌నగర్, యలహంక, సదాశివనగర్ సహా బాంబు బెదిరింపు వచ్చిన అన్ని పాఠశాలలకు బాంబు స్క్వాడ్‌లను పంపించారు. విద్యార్థులను, సిబ్బందిని వెంటనే పాఠశాల నుంచి ఖాళీ చేయించారు. మేము ఇ-మెయిల్ లో పేర్కొన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. తనిఖీ చేసేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఇంకా అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకోలేదని అని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర్ వెల్లడించారు. 24 గంటల్లో మెయిల్ పంపిన వారిని పట్టుకుంటామని, ఈ ఘటనను సైబర్ క్రైమ్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వివరించారు. టెక్నాలజీ హబ్ బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ లో జరిగిన ఘటనకు బాంబు పేలుడే కారణమని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య న్నారు. కేఫ్ ఆవరణలో ఒక కస్టమర్ వదిలివెళ్లిన బ్యాగ్‌లోని పేలుడు పదార్థమే ఇందుకు కారణమని, సిలెండర్ పేలుడు కాదని రామేశ్వరం కేఫ్ వ్యవస్థపాకుడు నాగరాజ్ తనకు తెలిపినట్టు చెప్పారు. ఈ ఘటనలో కేఫ్ సిబ్బంది ఒకరు గాయపడ్డారన్నారు. ఇది చాలా స్పష్టంగా బాంబు పేలుడు కేసుగా తెలుస్తోందని, దీనికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమాధానం చెప్పాలని తేజస్వి సూర్య డిమాండ్ చేశారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లంచ్ సమయంలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు కేఫ్ సిబ్బంది సహా తొమ్మిది మంది గాయపడ్డారు. దీంతో ఘటనా స్థలికి పోలీసు టీమ్‌తో పాటు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చేరుకుంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. పేలుడు అనంతరం ఎలాంటి మంటలు చెలరేగకపోవడంతో గ్యాస్ సిలిండర్ పేలినట్టు కనబడటం లేదని చెబుతున్నారు. పేలుడుకు ఐఈడీనే కారణమా అనే విషయంపై శాంపిల్స్ సేకరిస్తున్నామని, కేఫ్‌లో ఉంచిన బ్యాంగులోనే ఐఈడీ ఉంచారని పలువురు




అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కర్ణాటక పోలీస్ చీఫ్ అలోక్ మోహన్ తెలిపారు. దీనిపై హోం డిపార్ట్‌మెంట్ అధికారికంగా సమాచారం ఇస్తుందని చెప్పారు. కాగా, పది సెకెండ్ల వ్యవధిలో రెండు పేలుళ్లు జరిగిన తనకు సమాచారం వచ్చినట్టు కేఫ్ కో-వ్యవస్థాపకురాలు దివ్య రాఘవేంద్రరావు తెలిపారు. వంటగదిలో ఎలాంటి పేలుడు జరగలేదన్నారు. కస్టమర్స్ చేతులు వాష్ చేసుకునే ప్రాంతంలో పేలుడు జరిగిందని, బహుశా అక్కడ ఉంచిన బ్యాగ్‌లో పేలుడు పదార్థం ఉండొచ్చని చెప్పారు. గాయపడిన వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం లేదని కూడా ఆమె తెలిపారు. కాగా, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పేలుడు జరగ్గానే అక్కడకు చేరుకున్నామని, నల్లటి పొగ కనిపించిందని, ఐదారుగురు గాయపడటంతో వారిని సమీప ఆసుపత్రికి తరలించారని సబరీష్ కుండలి అనే స్థానికుడు తెలిపారు.

## జనసేనకు చేగొండి గుడ్‌బై

గుంటూరు,మార్చి 1 :
జనసేనకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని సీఎం కార్యాలయానికి వచ్చిన ఆయన.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనసేనాని తీరును ఎండగట్టారు. పార్టీ నేతలతో కూడా మాట్లాడే టైం లేదా?.. కనీసం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయలేరా? అని పవన్‌ను ప్రశ్నించారు సూర్యప్రకాశ్. 'జనసేనలో నేను పని చేసిన ఈ ఆరేళ్లలో అరగంట మాత్రమే నాతో పవన్ మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా.. చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారు. సామాజిక న్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదు. జనసేనలో మాట్లాడే స్వేచ్ఛ ఉండదని సూర్యప్రకాష్ అన్నారు. ఆయన నాదెండ్ల మనోహర్ చెప్పే మాటలు తప్ప ఎవరి మాటలూ వినరు. సలహాలు సూచనలు ఇవ్వొద్దనే నాయకుడ్ని పవన్నే చూశా. ఇలాంటి వ్యక్తి పార్టీని నడిపేకంటే క్లోజ్ చేసి ఇంట్లో కూర్చుంటే మంచిది.

## నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

దేవరకద్ర, మార్చి 1 (ప్రజా జ్యోతి) శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పూజా సామాగ్రిని పంపిణీ చేసినట్లు సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ధూప, దీప, నైవేద్యానికి నోచుకోని పలు పురాతన దేవాలయాలకు తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని



పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న శివాలయం, శెట్టి కాంప్లెక్స్ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, పెనుగొండ హనుమాన్ దేవాలయం, బి కే రెడ్డి కాలనీ హనుమాన్ దేవాలయం, భూత్పూరులోని ముని రంగస్వామి దేవాలయం, మూసాపేట మండలంలోని శివాలయం, హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, అడ్డాకుల మండలంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, మార్కండేయ స్వామి దేవాలయం, జడ్చర్ల మండలంలోని త్రినేత్ర దశబుజ వీరాంజనేయ స్వామి దేవాలయం, నవాబ్ పేట్ లోని వీరభద్ర స్వామి దేవాలయం, జడ్చర్ల, గంగాపూర్ మండలాలతో పాటు బీచుపల్లి మండలం గుర్రం గడ్డ దేవాలయం, మొత్తం 21 దేవాలయాలలో 21 రకాలైన పూజ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ రావు, రెయిన్ బో శ్రీనివాస్, హరి సెట్, శివుడు, శ్రీధర్, పాషా, ఆంజనేయులు, రామస్వామి, రామాంజనేయులు, శెట్టి శ్రవణ్, గడ్డం మయా, ఆస్కాని నరేందర్, అశోక్ దొర, సంపత్, లక్ష్మణ్, కొంగరి శ్రీనివాస్, విశ్వస్, తిరుపతయ్య గౌడ్, మధులత, దేవాలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..
ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలకంగా వ్యవహరించిన దినేశ్ అరోరా, శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే అప్రూవర్లుగా మారగా తాజాగా మాగుంట రాఘవ సైతం అప్రూవర్ గా మారడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో రాఘవులు అప్రూవర్ గా మారడం సంచలనంగా మారింది. ఢిల్లీ ఈ కుంభకోణంలో మాగుంట పాత్ర ఉన్నట్లు ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లు, పలువురి రిమాండ్ అప్లికేషన్లలో ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలకు రూ.100 కోట్ల మేర సౌత్ గ్రూపు ముడుపులు చెల్లించినట్లు ఈడీ ఆరోపి స్తోంది. ఈ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, కవిత, అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెబుతోంది. సమీర్ మహేంద్రుకు చెందిన ఇండోస్పిరిట్స్ కంపెనీలో రాఘవ్‌కు 32.5 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ గుర్తించింది. మద్యం విధానం రూపకల్పనలో భాగంగా జరిగిన పలు సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కూడా సమావేశాలు జరిగాయని, వాటికి అరుణ్ పి÷-ల్లై, కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు హాజరైనట్లు పేర్కొంది. ఆయన నివాసంలో ఈడీ, సీబీఐ సోదాలు కూడా నిర్వహించాయి. ఆయా హోటళ్లలో జరిగిన సమావేశాలు, రూపకల్పనలో భాగస్వామ్యం, సౌత్ గ్రూపు వ్యవహారాలు, ఇతర నిందితులతో సంబంధాలు, ముడుపుల చెల్లింపు, నగదు లావాదేవీలపై ఈడీ ప్రశ్నించింది. గతంలో చాలా కాలం పాటు ఈడీ కేసులో జైల్లో ఉన్నారు మాగుంట రాఘవ్ రెడ్డి. మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైఎస్ జగన్ టిక్కెట్ నిరాకరించడం.. పార్టీ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడంతో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాగుంట రాఘవరెడ్డి ఈ సారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన చెబుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967